ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

జులై 18, 2010

Entered



కులం కాటు
ఖాప్ వేటు

హ్యాపీ బర్త్‌డే

(2010 జులై 18 నుంచి 2010 జులై 24 వరకు)

ఎం. శరణ్య
10సం॥, జులై-2000
కరుణశ్రీ-భాస్కర్
నందీశ్వరకాలనీ-నల్లగొండ

పి. వెన్నెల
జులై-24
విజయ-వెంకటరెడ్డి
షాపల్లి-నల్లగొండ

ఎ. దీప్తి
6సం॥, జులై-19
కళావతి-శ్యాంసన్
అమరచింత-మ॥నగర్

అక్షయ
2సం॥, జూన్-22
రమ-శ్రీనివాస్
మయూరినగర్-మెదక్

టి. వినీల
జులై-19
జ్యోతి-సతీష్‌బాబు
ఎలిగేడు-కరీంనగర్

కీర్తిప్రియ
జులై-20
గీత-రఘు
ఖమ్మం

సి హెచ్. లోహిత్
4సం॥, జులై-19
రాధ-కేశవరావు
రాజోలు-తూ॥గో॥

ఇ. అభిషేక్
5సం॥, జులై-2005
అర్చన-భూపాల్
అప్పారెడ్డిగూడ-రంగారెడ్డి

ఎన్. భాను
6సం॥, జులై-2004
రమ-ముత్యాలు
యాచారం-రంగారెడ్డి

ఎన్. సమీర్
6సం॥, జులై-22
రహీమ్
ఖమ్మం



ఎన్. సాయి ప్రణీత్
6సం॥, జులై-23
ఉమ-మహేష్‌కుమార్
డోర్నకల్-వరంగల్

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email-
venkateshcartoon@gmail.com

మనలో మాట

ఆషాఢ మాసాన...

తొలకరి పలకరించి నేలతల్లి పచ్చ తివాచీగా పరిణమించే వేళ ఆషాఢమాసం అడుగిడుతుంది. ఎండలకు కాగి మాగిన నేల చల్లబడుతుంది. చెట్టూచేమలకు పుష్కలంగా నీరందుతుంది. పచ్చదనం పరవళ్లు తొక్కుతుంది. చెట్టూ, చేమా మనకు ఏవేవో ఇవ్వాలని తపన పడతాయి. ఆషాఢంలో ఇవన్నీ తప్పకుండా తినాల్రా *అబ్బాయ్* అన్న బామ్మ జాబితాలో అవన్నీ ఉంటాయి. ప్రాంతాలను బట్టి ఈ లిస్టు మారవచ్చు గాక. శనగచేలో దొరికే చెంచుకూర, తాడిచెట్టుకు పెనవేసుకు పెరిగే నల్లేరు లేత చివుళ్లు, నవనవలాడే బలుసాకు, తెలగపిండి కూర, వేడివేడి అల్లం చారు, చింత చిగురు, నేలన తెల్లముత్యాల్లా మొలిచే పుట్టకొక్కులు, ఉడికించిన ఉలవలూ, అలసందలూ; ఇక పళ్ల జాబితాలో- అల్లిపళ్లు, నేరేడుపళ్లు, వాకపళ్లు, గోగుపళ్లు... సమయానికి వర్షాలు కురిస్తే- పల్లె పరిసరాల నిండా ఇలాంటి ప్రకృతి విందులు బోలెడు! గ్రామాల్లో పుట్టి పట్టణాల్లో కాపురం ఉంటున్న వాళ్లకు ఈ ఆషాఢం తిండ్లు గుర్తొస్తే- అదోలా ఉంటుంది, అచ్చం ఆషాఢం పెళ్లి కొడుకుల విరహంలా.

అవును... ఇంత అందంగా ఉంటుందనుకున్న ఆషాఢం నచ్చనివాళ్లు కూడా ఉంటారు. ఆ వరసలో మొదటి స్థానం కొత్త పెళ్లి కొడుకులది. కొత్త కాపురం హాయిహాయిగా సాగుతున్న వేళ ఆషాఢం రావడం వారికి పానకంలో పుడకలా ఉంటుంది. రాక్షసిలా కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లోనే - *'ఆకాశ దేశాన ఆషాఢ మాసాన / మెరిసేటి ఓ మేఘమా! విరహమో, దాహమో, విడలేని మోహమో'* అంటూ విరహ గీతాలు పుట్టుకొస్తాయి. ఆషాఢమనే నెల ఇంత పాడుగ్గా ఉంటుందా? అన్న ప్రశ్నా ఉత్పన్నమవుతుంది. అదే సమయంలో నిబంధనలు ఉన్నప్పుడు- సడలింపులూ ఉంటాయన్న వెతుకులాట మొదలవుతుంది. ఆఖరికి నవ దంపతులు ఆ విరామానికి చరమగీతం పాడే కొత్త ఆరామాలు కనిపెట్టబడతాయి.

ఆషాఢం పేరిట బట్టలూ, బంగారం వంటి కొనుగోళ్లు తగ్గరాదని వ్యాపారులు కొత్త బంపర్ మార్గాలు కనిపెడతారు. సూపర్ ఆఫర్లు, భారీ తగ్గింపులు పేరిట జనాలను దుకాణాల్లోకి మళ్లిస్తారు. ఐడియాలుంటే అమ్మకాలు కొదవా? అనుకుంటారు. ఇక ఆషాఢభూతులకు మాసాలతో సంబంధం లేదు. అన్ని సమయాల్లోనూ మోసాలు చేస్తారు. నమ్మించి నట్టేట ముంచే బాపతంతా ఈ ఆషాఢభూతుల ప్రతి రూపాలే! అలాంటివాళ్లను ముందే గుర్తించి దూరంగా ఉంచడం తప్ప మరొక మార్గం లేదు. కొందరు ఆషాఢం పెళ్లి కొడుకుల్లా రాజకీయాల్లోనూ తెగ ఆతురతపడతారు. అనుకున్న పీఠానికి అమాంతం చేరుకోవాలనుకుంటారు. విరహ వేదన తీరినంత వీజీ కాదు కదా పదవీయోగం దక్కడం! ఈ ఆరాట నాయకుల పోరాటాలతోనూ, అధినాయకుల వ్యూహాలతోనూ జనం సమస్యలకు ఆషాఢ గ్రహణం పట్టింది. దానిని విడగొట్టే తరుణోపాయం గురించి జనం ఆలోచించాలి.

★

ఈ సంచికలో....

టపా	...	2
నవ్వుల్ పువ్వుల్	...	3
కవిత్వమ్	...	6
రుచి	...	7
వికాసం	...	11
క్రైమ్‌కథ	...	10
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
తెల్సా	...	20
కొత్త పుస్తకాలు	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

నేను చూసేది ఆ కళ్లతోనే...



సినిమా ... 8

చిరకాలం మిగిలిన సావిత్రి నటన

కథ ... 18

హర్షిత



కళ్లకు కట్టిన ఉత్తరాఖండ్

జులై 4 వతేదీ సంచికలో ప్రకృతి అందాల ఒడి ఉత్తరాఖండ్ విశేషాలు అలరించాయి. పర్వతాలు, నదీనదాలు, లోయలతో కనువిందు చేస్తున్న ఉత్తరాఖండ్ రాష్ట్రం బహుళ ప్రాముఖ్యతను చక్కగా వివరించారు. గంగోత్రి, రిషికేశ్, హరిద్వార్ విషయాలు కళ్లకు కట్టినట్లున్నాయి.

ఆచార్య నూతి నారాయణరావు, హైదరాబాద్.

సవివరంగా చంచల్ పెట్రోల్

జులై మొదటి ఆదివారం సంచికలో 'అట్టమీది కథ' కొండూరి వీరయ్య గారి చంచల్ పెట్రోల్ అంశం చాలా బాగుంది. ప్రధానమైన చమురు నిల్వలున్న దేశాల లిస్టుతో సహా... సవివరంగా అందించడం అభినందనీయం. 'నాగరికుల ఆటవిక న్యాయం' దృగ్విషయం, జారవాలను నగ్నంగా చూపుతూ నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్న వైనం గర్హనీయం. సామాజిక స్పృహ, సాంఘిక ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని కవితలను రాస్తుండడం వాటినే మీరూ ప్రోత్సాహకరంగా ప్రచురిస్తుండడం ప్రశంసనీయం. 'తెల్సా' విశేషాలన్నీ ఆశ్చర్యచకితులను చేసే విధంగా ఉన్నాయి. బాసు అందించిన 'సినిమా కబుర్లు' ఎర్ర సినిమాలను ఇష్టపడేవారిని ఆకట్టుకునేలా వున్నాయి. 'చూద్దామాలో ఉత్తరాఖండ్ అందాలకు మేమంతా దాసోహమైపోయాం. 'దాగుడుమూతలు' కథనందించిన రచయితకి ధన్యవాదాలు. బల్దియా ఆలోచన కార్మికులకెంత భారమో!

నేమాన సుభాష్‌చంద్రబోస్. శ్రీకాకుళం

'దాగుడుమూతలు' బాగుంది

జులై 4 ఆదివారం అనుబంధం పాఠకులకు పదాల మూటలనందించింది. ఈవారం మనలోమాటలో ప్రస్తుత రాజకీయాలకు అద్దం పట్టేలా సరైన వివరణను అందించినందుకు ధన్యవాదాలు. 'కవిత్వమ్'లో ఈవారం ఎవరూ మరిచిపోలేదు, కార్పొరేట్ కలలు కవితల్లో ఎంతో నిజం వుంది. 'సినిమా కబుర్లు' శీర్షికన 'సామాజిక దర్పణాలు – ఎర్రసినిమాలు' అంటూ సాగిన వ్యాసం అద్భుతం. రుచి శీర్షికన ఈవారం మాకెంతో ఇష్టమైన కాకరకాయతో వివిధ రకాల కూరలను అందించినందుకు నమస్సులు. 'చూద్దామా'లో 'ప్రకృతి అందాల ఒడి ఉత్తరాఖండ్' వ్యాసంలో వ్యాసకర్త చాలా చక్కగా గంగోత్రి, రిషికేశ్, హరిద్వార్ పుణ్యక్షేత్రాల గురించి అపురూపంగా వివరించారు. థాంక్స్. ఈవారం 'దాగుడుమూతలు' కథ ఎంతో చక్కగా వుంది. చివరిపేజీ ఆశ్చర్యం కలిగించింది.

టి.వి.డి.ఎన్. సీతారామారావు, విజయవాడ.

భళారే! వృషభమా!!

అతి పెద్ద వృషభం విచిత్రంగా వుంది. ఎర్రసినిమాలు ఎందరో ప్రజలకు ధైర్యం చూపాయి. ఉత్తరాఖండ్ ప్రకృతి సౌరభాలు చక్కగా రాశారు. కాకరకాయతో వివిధ రకాల వంటలను చెప్పి దాని చేదును పోగొడుతున్నారు. విహార యాత్రల పేరిట ఆ ఆటవికులను వింత వస్తువులను చేశారు. అన్యాయమైపోతున్నా వారిని ఆదరించేవారు లేకపోయారు.

వాస్తురామచంద్ర, నెల్లూరు.

నాగరికులకు చురక

ఆదివారం అనుబంధం స్నేహ చక్కని ప్రయోజనకరమైన శీర్షికలతో పాటు మంచి వినోదాన్ని పంచింది. ముఖ్యంగా 'చంచల్ పెట్రోల్ అనే అట్టమీది కథలో పెట్రోల్ పన్నులను లెక్కించే విధానం చాలా వివరంగా ఇచ్చారు. అంతేకాక ప్రపంచ వ్యాప్తంగా వున్న చమురు నిల్వలు, ధరల్లో మార్పుల గురించి ప్రజలకు స్పందన కలిగించే సమాచారం ఇచ్చినందుకు ధన్యవాదాలు. అరుణగారు 'నాగరికత – ఆటవిక న్యాయం' గురించి రాస్తూ పర్యాటక సంస్థలకు 'చురక' వేశారు. జారవాల గురించి మంచి విషయాలు తెలియజేశారు. 'దాగుడుమూతలు' కథ విషయానికొస్తే అటువంటి సబ్జెక్ట్ పాతదైనా కథనం బాగుంది. చదివించేలా వుంది. ఆశారాజుగారి 'ఎవరూ మర్చిపోలేరు' కవిత బాగుంది. ఉత్తరాఖండ్ విశేషాలు ఆసక్తికరంగా వున్నాయి. చాలా ఆహ్లాదం కల్గించే ఆద్యంతం మంచి శీర్షికలనందిస్తున్న మీకు అభినందనలు.

ఇమ్మిడిశెట్టి చక్రపాణి, అనకాపల్లి.



పెట్రో వివరాలు బాగున్నాయి

ఈ వారం 'అట్టమీది కథ' అందరూ తప్పకుండా చదవాలి. అసలు పెట్రోల్‌కి కావలసిన ముడి చమురు ఎక్కడి నుండి తెస్తారు, దాన్ని ఎలా శుద్ధి చేస్తారు. ఎక్కడెక్కడ చమురు నిల్వలు ఎంతెంత వున్నాయి అనే విషయాలు బాగా వివరించారు. పెట్రోలు పై పన్నును ఎలా లెక్కిస్తారో వివరించిన బాక్సు ఎంతో ఉపయోగకరంగా వుంది. 'చూద్దామా' లో ఉత్తరాఖండ్, 'తెలుసుకుందామా'లోని నాగరికుల ఆటవికన్యాయం బాగున్నాయి. మనలో మన మాటండీ... కార్పొరేటర్ల విహార యాత్రలను ఇప్పుడు చెత్తయాత్రలని కూడా పిలవ వచ్చేమో కదూ.

శ్రీలక్ష్మి, గుంటూరు.

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. ఆకర్షణీయమైన పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.



నవ్వుల్ - పువ్వుల్

నమ్మకస్తుడు

మేనేజర్: మనం గతవారం ఉద్యోగంలోకి తీసుకున్న వ్యక్తి నమ్మకస్తుడేనంటావా?

క్లర్క్: సార్! బయటకు కనిపించేదాన్ని బట్టి ఒక వ్యక్తిని అంచనా వేయలేం సార్.

మేనేజర్: అతను సరిగా ఆఫీసులో కనిపించడంలేదనే అలా అడుగుతున్నానయ్యా.

అందరికీ...

(కస్టమర్‌కి పెట్టిన సాంబార్‌లో ఎలుక కనిపించింది)

కస్టమర్: ఏంటయ్యా! మరీ ఇంత పెద్ద ఎలుక పడింది సాంబారులో...

వెయిటర్: మరీ పెద్దగా అరవకయ్యా బాబూ. మిగతా వాళ్లు కూడా సాంబారులో ఎలుకను వడ్డించమని అడుగుతారు. అందరికీ నేనెక్కడినుంచి తెచ్చేదీ!

ప్రముఖ వ్యక్తి

(ఇద్దరు స్నేహితులు రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్తుంటే అద్దం దొరికింది)

మొదటివాడు: రేయ్. ఇందులో చాలా ప్రముఖ వ్యక్తి కనిపిస్తున్నాడ్రా...
(దాన్ని లాక్కుని...)

రెండవవాడు: అవున్రోయ్! నీకు కనిపించింది చాలా ప్రముఖ వ్యక్తి మొహమే. ఎందుకంటే అది నేనే కదా.



లేకపోతే...

టీచర్: రేపు సరిగ్గా 8 గంటలకు క్లాస్ మొదలెడదాం.

కొత్త విద్యార్థి: సరేనండీ. ఒకవేళ ఆ టైమ్‌కి నేను రాకపోయినా మీరు క్లాస్ చెప్పేసేయండి.

కన్ను నొప్పి

పేషెంట్: నేను టీ తాగే ప్రతిసారీ కుడి కంట్లో నొప్పిగా వుంటోంది డాక్టర్.

డాక్టర్: ఓ...అయితే కప్పులోంచి స్పూన్ తీసేసి టీ తాగు. సరిపోతుంది.

బుల్లి ప్రాణి

(ఒక ఏనుగు ఎలుక మధ్య సంభాషణ ఇలా సాగింది)



ఏనుగు: ఓ....నీ అంత చిన్న ప్రాణిని నేను ఇంత వరకు చూడనేలేదు.

ఎలుక: ఓ....ఇదే మాటను నేను ఒక దోమకు చెప్పాలని రాసిపెట్టుకున్నానే.

కుందేలు-క్యారెట్

(ఇద్దరు మిత్రులు వేటకెళ్లారు)

రాము: నేను ఇవాళ ఎలాగైనా ఒక కుందేలును పట్టుకోవాలి. ఏదైనా ఉపాయం చెప్పు.

భీమ్: ఏం లేదు. ఆ చెట్టు చాటుకెళ్లి క్యారెట్ తింటున్నప్పుడు ఏ శబ్దమైతే వస్తుందో అలా చేసేయ్.

ఎందుకని?

ఐదుగురు అమ్మాయిలు గొడుగులో వెళ్తున్నారు. కానీ తడవలేదు. ఎందుకని?
ఎందుకంటే వర్షం పడడంలేదు కాబట్టి.

ఏది ఇష్టం?

(ప్రిన్సిపల్ ఓ విద్యార్థితో...)

ప్రిన్సిపల్: శ్యామ్! నీకు మన స్కూల్లో ఏది బాగా నచ్చుతుంది?

శ్యామ్: ఇంటర్వెల్ సార్.

నీళ్లు

(ఓడకు రంధ్రం పడి నీళ్లొస్తాయి)

ప్యాసెంజర్: అయ్యో... లోపలికి నీళ్లొచ్చేశాయే...

రెండవ ప్యాసెంజర్: వస్తే రానియ్యండి. ఓడ మనది కాదు కదా.

-కె.చరిత

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

స్ఫూర్తి

- అలీ జహీర్,
కవి, రచయిత, విమర్శకుడు.

నేను చూసేది ఆ కళ్లతోనే...

పుస్తకాలు మంచి మిత్రులంటారు. ఆ మాట వాస్తవం కూడా. స్నేహితుల ప్రభావం మన మీద ఎలాగైతే వుంటుందో చదివిన పుస్తకం ప్రభావం కూడా మన మీద వుంటుంది. కానీ మనల్ని అత్యంత ప్రభావితం చేసిన, స్ఫూర్తినిచ్చిన పుస్తకం ఇదీ అని చెప్పడం మాత్రం చాలా కష్టం. మన జీవితంలోని పలు దశల్లో చదివిన పలు పుస్తకాల ప్రభావం మన మీద వుంటుంది. నా చిన్నతనంలో 'అరేబియన్ నైట్స్' చదవడానికి ఇష్టపడేవాణ్ణి. ఆ పుస్తక రచయిత ఎవరో తెలియకపోయినా... నా ఊహాశక్తిమీద ఎంతగానో ప్రభావం చూపింది. ఈ పుస్తకం చదివాక... నాకు అంతా తెలుసనీ, నేను ఏదైనా చేయగలననీ అనుకునేవాణ్ణి.

పెద్దయ్యాక అంటే నా ఇరవయ్యేళ్ల వయసులో ప్రగతిశీల రచయితలను ఎక్కువగా ఇష్టపడ్డాను. ముఖ్యంగా ఫైజ్ అహ్మద్ మఖ్దూమ్ అంటే మరింత ఇష్టం. ఇప్పటికీ వారి కవిత్వం అత్యంత శక్తివంతమైందిగానే కన్పిస్తుంది. ఈ ప్రపంచాన్ని మార్చేయగలమనిపిస్తుంది. ఈ పాలకుల స్థానంలో పేదలు అధికారంలోకి రావాలనిపిస్తుంది. అద్భుతమైన ఈ ఊహ ఏదో ఒకనాటికి నిజమౌతుంది. ఈ ప్రపంచం మారి, పేద అణగారిన ప్రజలు అధికారంలోకి వస్తారు.

నన్ను అమితంగా ప్రభావితం చేసిన ఒక పుస్తకం గురించి కాదుగానీ ఒక రచయిత పేరు చెప్తాను. అతనే దోస్తోవస్కీ. ఐరోపా నవలా ప్రపంచంలో రష్యన్ నవలలది ఒక ప్రత్యేక శ్రేణి. ఆనాటి జారిస్టు నిరంకుశత్వంపై పోరాటానికి భావపరమైన పునాది వేసిన ఘనత రష్యన్ నవలాకారులదే. బోల్షివిక్ విప్లవానికి అవి సాంస్కృతిక భూమిక సిద్ధం చేశాయి. ప్రజాస్వామిక చైతన్యం పెంచాయి. చాలా వర్ణనాత్మకంగానూ మానవ మస్తిష్క పరిశోధనాత్మకంగానూ ఆ రచనలు సాగుతాయి. విప్లవానికి బాగా ముందే వచ్చిన మానవతా వాద రచయితలు టాల్‌స్టాయ్, గోగోల్, చెహోవ్ వంటి వారి నవలలో నాటి రష్యన్ రాచరిక సమాజపు బూటకత్వమూ నైతిక పతనమూ కళ్లకు కడతాయి. ఈ కోవలో దోస్తోవస్కీ కూడా ప్రధాన స్థానం పొందుతారు. ఆయన తన మొదటి నవల "పేదజనం" రాయగానే అందరూ మరో గోగోల్ వచ్చాడని ఆకాశానికెత్తారు. దోస్తోవస్కీ వినయంగా రష్యన్ రచయితలందరూ గోగోల్ "ఓవర్‌కోటు" (ఆయన కథ పేరు) నుంచి పుట్టిన వారేనని వ్యాఖ్యానించాడు. కాని ఈ రచయిత మీసాలతోనే పుట్టినట్టున్నాడని మరో విమర్శకుడు దోస్తోవస్కీ నవలల శిల్ప ప్రౌఢిమను ప్రశంసించాడు!

దోస్తోవస్కీ 1821 నవంబరులో ఒక డాక్టర్ దంపతులకు జన్మించాడు. తల్లి చిన్నతనంలోనే చనిపోవడంతో ఓ విధమైన వంటరి తనం ఆవరించింది. సెంట్ పీటర్స్ బర్గ్ సైనిక కళాశాలలో ఇంజనీరింగ్ చదివి సైన్యంలోనే చేరాడు. కాని ఆయనకు సైనిక వ్యవహారాలపై ఆసక్తి వుండేది కాదు. ఆ కాలంలోనే ఆయన రష్యన్ ఫ్రెంచి సాహిత్యాలను బాగా ఆకళింపు చేసుకున్నాడు. భూస్వామ్య వర్గం కావడంతో ఆయన తండ్రిని అర్థబానిస రైతులు చంపేశారు. దోస్తోవస్కీ ఆనాటి సమాజపు మేడిపండు స్వరూపాన్ని ఎత్తిచూపడంతో పాటు ప్రజాస్వామిక చైతన్యం కూడా ప్రదర్శించేవాడు. 1844లో ఊహాజనిత సోషలిస్టుల సమావేశానికి హాజరైనందుకుగాను ఆయనను అరెస్టు చేసి సైబీరియాకు ప్రవాసం పంపించారు. అది ఆయన భావాలలో అనేక మార్పులు తెచ్చింది. తర్వాతి కాలంలో దోస్తోవస్కీ ఆస్తికుడుగా మారిపోయాడంటారు. మరికొందరు ఆయన దేవుడి పేరిట మతం పేరిట సాగే విధ్వంసాలు, బూటకాల నిజ రూపం ఎండగట్టాడంటారు. 'ఇడియట్' నవల కూడా ఆ కోవలోదే. దోస్తోవస్కీ నవలలన్నీ మనస్తత్వ చిత్రణకు ముఖ్యంగా మానసిక ఘర్షణలను చిత్రించడానికి పేరు పొందాయి. ఎర్నెస్ట్ హెమింగ్ వే, జేమ్స్ జాయస్, వర్జీనియా వూల్ఫ్ వంటి పాశ్చాత్య రచయితలందరూ ఆయన నుంచి తాము ప్రేరణ పొందినట్టు చెప్పుకున్నారు. మానసిక చిత్రాల నిర్దేశకత్వంలో ప్రసిద్ధుడైన జపనీస్ దర్శకుడు అకిరో కురసోవా కూడా తనను బాగా ప్రభావితం చేసిన నవలలో ఇడియట్ ఒకటని ప్రశంసించాడు.

తిరిగి నా విషయానికొద్దాం. అతని పుస్తకాల్లో ఒక్కటి చెప్పమంటే 'ది ఇడియట్' అని చెప్తాను. నిజంగా ఇది అద్భుతమైన నవల. పలు పాత్రల ద్వారా మానవ స్వభావ గుణాలను మన ముందుంచుతుంది.

నా జీవితానుభవాలు కూడా ఈ నవలలో వలే భూస్వామ్య జీవితపు వ్యర్థ ఆడంబరాలపై వెగటు పుట్టించాయి. నా విద్యార్థి దశలో మా నాన్న ఒక టీచరు. అప్పుడు పాత బస్తీ అనబడే దానిలో ఆయన ఒక గణిత బోధనా సంస్థను నడిపేవాడు. దాన్ని ఇప్పుడు జహీర్ ఇన్‌స్టిట్యూట్ అని పిలుస్తుంటారు. ఆ రోజుల్లో ఒక ఇంజనీరింగ్ విద్యార్థి వస్తుండేవాడు. ఒకసారి అతను వరుసగా మూడు రోజుల పాటు కాలేజీకి రాలేదు. మా నాన్న అతన్ని గురించి విచారించి రమ్మని నన్ను పంపించాడు. అతను నవాబుల వంశానికి చెందిన వాడు. అతని కోసం నేను మొదటి సారి ఒక దేవిడీకి వెళ్లాను. అక్కడ ఎవరూ పట్టించుకోలేదు. ఒక మధ్యవయస్కురాలు వస్తే సలాం చెప్పాను. ఆమె చాలా తృణీకారంగా ప్రతిస్పందించింది. తర్వాత నేను మా నాన్న ఫలానా అని అంటే ఇక్కడికి దగ్గర్లోని కాలేజీనా అని మాత్రమే నిర్లక్ష్యంగా అడిగింది. తమ కుమారుడు ఎక్కడ చదువుతున్నాడో కూడా ఆమెకు తెలియదని నాకర్థమైంది. తర్వాత విషయం చెబితే అతనికి జ్వరంగా వుందని చెప్పి పంపించింది.



ఇందులో రాజకుమారుడిది ప్రధాన పాత్ర. ఇతను పేరుకే రాజకుమారుడు. ఇతరులకులాగే బీదవాడు. ఇతను యువకుడు, నిజాయితీపరుడు. ముక్కుసూటిగా పోయేవాడు. ఈ ప్రపంచంలో ధనవంతుడు కాకపోవడానికి కావలసిన అన్ని లక్షణాలూ ఇతనికున్నాయి. అతనో అందమైన అమ్మాయిని ప్రేమించాడుగానీ పెళ్లి చేసుకోలేదు.

ఈ నవల అనేక అంశాలను వివరిస్తుంది. అందులో ఒకటి "మతం మాయ" అని చెప్పడం. నవలలోని ఒక భాగం క్రీస్తుకు, మతాచార్యులకు మధ్య జరిగిన సంభాషణలతో నిండివుంటుంది. క్రీస్తు ఒక చర్చిలో మానవరూపంలో దర్శనమిస్తాడు. అయితే క్రీస్తును గుర్తించిన మతాచార్యులు ఆయనను ఎక్కడినుంచైతే వచ్చాడో అక్కడికే వెళ్లిపొమ్మంటారు. తన సందేశాన్ని వక్రీకరిస్తున్నందుకు, ప్రజలను దోచుకోవడానికి మతాన్ని కూడా వ్యాపార సాధనం చేసినందుకు మతాచార్యులను క్రీస్తు విమర్శిస్తాడు. అప్పుడు మతాచార్యులు అతనితో వాదనకు దిగుతారు. అతను క్రీస్తుకాదనీ మరెవరోననీ అంటారు. క్రీస్తును పూజించే ప్రపంచాన్ని తామే సృష్టించామంటారు. క్రీస్తు అతనిలాగా సాదాసీదాగా వుండడంటారు. ఒకవేళ నువ్వు గనక వస్తే ఎవ్వరూ భగవంతుణ్ని పూజించరంటారు. భగవంతుణ్ణి, అతని కుమారుణ్ణి ధ్యానించడానికి వచ్చే చర్చిలకు కావాల్సినంత కీర్తిప్రతిష్ఠలను తామే సమకూర్చామంటారు. ఒకవేళ ఇప్పుడుగానీ పిచ్చి బోధనలు మొదలెడితే ఎవరూ మతం పట్ల ఆసక్తి చూపించరంటారు. ప్రజలు ఇతణ్ణి చూచి భగవంతుడి పట్ల విశ్వాసాన్ని కోల్పోకూడదంటే సాధ్యమైనంత త్వరగా చర్చిని విడిచివెళ్లిపొమ్మని మతాచార్యులు కోరతారు.

ఈ నవలకు ప్రధాన పాత్రధారి యువరాజు మిష్కిన్. ఇతని ద్వారానే రచయిత తన సందేశం మనకు చేరుస్తాడు. నాటి రష్యన్ రాజధాని సెంట్ పీటర్స్ బర్గ్ సమాజంతో మిష్కిన్ సంబంధాన్ని రచయిత వర్ణించే తీరు ఎలా వుంటుందంటే నాటి రష్యాలోని భూస్వామ్య వర్గ జీవితపు బూటకత్వాన్ని పటాటోపాన్ని పటాపంచలు చేసేట్టుగా వుంటుంది. ఆ సమాజంలో అమాయకుడు మంచివాడైన వ్యక్తిగా మిష్కిన్‌కూ ఆ సమాజానికి మధ్య గల వ్యత్యాసాన్ని దోస్తొవస్కీ ఎంతో నిపుణతతో చిత్రించాడు. రోజిగిన్‌తో అతనికి గల ఘర్షణాత్మక సంబంధాలలో ప్రస్ఫుటమయ్యే అంశమిదే. నిజంగానే మిష్కిన్ రోజిగిన్‌లు పూర్తి విరుద్ధమైన వ్యక్తులు. మిష్కిన్ వెలుగు అయితే రోజిగిన్ చీకటి. అలాగే ఈ నవలలో స్త్రీ పాత్రలూ ప్రాధాన్యత గలిగినవే. రోజిగిన్ నటాషాను ప్రగాఢానురక్తితో ప్రేమిస్తాడు. అదే నటాషాను మిష్కిన్ కూడా ప్రేమిస్తాడు గాని అది సానుతాపంతో కూడిన ప్రేమ, క్రైస్తవ మతప్రేమ వంటిది. ఈ ప్రేమ బలం ఎంతగా వుందంటే అంతకు ముందు మిష్కిన్‌కు అల్జియాపై గల ప్రణయ మాధుర్యాన్ని కూడా అది అధిగమించేసింది. మిష్కిన్ మనోస్వచ్ఛతనూ, ఇతరుల భావాలను వారి కోణంలోనే అర్థం చేసుకుని ప్రేమించగల అతని శక్తినీ అల్జియా అమిత ప్రశంసగానే చూస్తుంటుంది. నటాషా పట్ల అతను చూపుతున్న ఆ విధమైన సానుతాపాన్ని కూడా ఆమె గ్రహించగలుగుతుంది. అల్జియా ఆమె తోబుట్టువులు మిష్కిన్‌లో ప్రముఖ రష్యన్ రచయిత పుష్కిన్ రాసిన 'నిర్భాగ్య యోధుడు' కవితలోని నాయకుడితో పోల్చి చూసుకుంటారు.

ప్రతి వారినీ ప్రేమించి అందుకు ప్రతిగా ఏమీ పొందని బుద్ధిహీనుడు మిష్కిన్. తనకు ఏమీ కోరకుండానే పేద ప్రజల కోసం శిలవనెక్కిన ఏసుక్రీస్తులానే మిష్కిన్ జీవితం కూడా నడుస్తుంది. తన మతాధిపతులే అతన్ని తన చర్చిలోకి కూడా రానివ్వరు.

ఈ నవల నన్నెంతగా కదిలించిందంటే నేను జీవితాన్ని మిష్కిన్ కళ్లతో చూస్తుంటాను. అన్నట్టు ఉర్దూ భాషలో మిష్కిన్ అన్న పదానికి అర్థం - పేదవాడైనా మంచివాడు అని. ఈ నవల కథానాయకుడి పేరు కూడా అదే.

నా జీవితానుభవాలు కూడా ఈ నవలలో వలే భూస్వామ్య జీవితపు వ్యర్థ ఆడంబరాలపై వెగటు పుట్టించాయి. నా విద్యార్థి దశలో మా నాన్న ఒక టీచరు. అప్పుడు పాత బస్తీ అనబడే దానిలో ఆయన ఒక గణిత బోధనా సంస్థను నడిపేవాడు. దాన్ని ఇప్పుడు జహీర్ ఇన్‌స్టిట్యూట్ అని పిలుస్తుంటారు. ఆ రోజుల్లో ఒక ఇంజనీరింగ్ విద్యార్థి వస్తుండేవాడు. ఒకసారి అతను వరుసగా మూడు రోజుల పాటు కాలేజీకి రాలేదు. మా నాన్న అతన్ని గురించి విచారించి రమ్మని నన్ను పంపించాడు. అతను నవాబుల వంశానికి చెందిన వాడు. అతని కోసం నేను మొదటి సారి ఒక దేవిడీకి వెళ్లాను. అక్కడ ఎవరూ పట్టించుకోలేదు. ఒక మధ్యవయస్కురాలు వస్తే సలాం చెప్పాను. ఆమె చాలా తృణీకారంగా ప్రతిస్పందించింది. తర్వాత నేను మా నాన్న ఫలానా అని అంటే ఇక్కడికి దగ్గర్లోని కాలేజీనా అని మాత్రమే నిర్లక్ష్యంగా అడిగింది. తమ కుమారుడు ఎక్కడ చదువుతున్నాడో కూడా ఆమెకు తెలియదని నాకర్థమైంది. తర్వాత విషయం చెబితే అతనికి జ్వరంగా వుందని చెప్పి పంపించింది.

పేదవాళ్లకు నవాబుల తరగతికి మధ్య తేడా ఏమిటో ఆ రోజున నేను స్వయంగా తెలుసుకోగలిగాను. ఆ కుటుంబమే కాదు ఎవరైనా అంతేనని కూడా అర్థమైంది. మత రీత్యా చూస్తే మహ్మద్ ప్రవక్త అనుచరులను, ఆయన మనవడైన ఇమామ్ హుసేన్‌ను నాటి పరిపాలకుడు యాజిద్ ఘోరంగా వూచకోత కోసిన కర్బలా యుద్ధం నాకెప్పుడూ గుర్తుకొస్తుంటుంది. ఇందులో మత దృష్టి కన్నా సాంస్కృతిక పార్శ్వం చాలా ఎక్కువ. కర్బలా యుద్ధంలో ఆ వీరుల త్యాగం సాహసం ఉర్దూ సాహిత్యంలో అభ్యుదయ రచయితలు చాలా మందిని ప్రభావితం చేశాయి. ప్రేమ్‌చంద్ దానిపై ఒక పుస్తకం రాశారు. అలాగే ఫైజ్ అహ్మద్ ఫైజ్‌ను తీర్చిదిద్దిన

పేదవాళ్లకు నవాబుల తరగతికి మధ్య తేడా ఏమిటో ఆ రోజున నేను స్వయంగా తెలుసుకోగలిగాను. ఆ కుటుంబమే కాదు ఎవరైనా అంతేనని కూడా అర్థమైంది. మత రీత్యా చూస్తే మహ్మద్ ప్రవక్త అనుచరులను, ఆయన మనవడైన ఇమామ్ హుసేన్‌ను నాటి పరిపాలకుడు యాజిద్ ఘోరంగా వూచకోత కోసిన కర్బలా యుద్ధం నాకెప్పుడూ గుర్తుకొస్తుంటుంది. ఇందులో మత దృష్టి కన్నా సాంస్కృతిక పార్శ్వం చాలా ఎక్కువ. కర్బలా యుద్ధంలో ఆ వీరుల త్యాగం సాహసం ఉర్దూ సాహిత్యంలో అభ్యుదయ రచయితలు చాలా మందిని ప్రభావితం చేశాయి. ప్రేమ్‌చంద్ దానిపై ఒక పుస్తకం రాశారు. అలాగే ఫైజ్ అహ్మద్ ఫైజ్‌ను తీర్చిదిద్దిన జోష్ మల్వెంది. తర్వాత ఫైజ్, అలీ సర్దార్ జాఫ్రీ, కైఫీ అజ్మీ వంటి ఉర్దూ రచయితలందరికీ ఇది వర్తిస్తుంది. వారి రచనలతో ప్రేరణ పొందిన నేను కూడా అంతే.

దోస్తొవస్కీ

జోష్ మల్వెంది, తర్వాత ఫైజ్, అలీ సర్దార్ జాఫ్రీ, కైఫీ అజ్మీ వంటి ఉర్దూ రచయితలందరికీ ఇది వర్తిస్తుంది. వారి రచనలతో ప్రేరణ పొందిన నేను కూడా అంతే.

అయితే తర్వాత కాలంలో ఆధునిక కమ్యూనిస్టు రాజకీయ సాహిత్యం చదవడం నాలో మరింత మార్పు తెచ్చింది. రష్యన్ విప్లవం, క్యూబా విప్లవం వంటివి సా ధించిన విజయాలకు తోడు టర్కీ రచయిత నజీమ్ హిక్మత్, చిలీ మహాకవి ప్లాబో నెరూడా నన్ను బాగా ప్రభావితం చేశారు. ముఖ్యంగా జీవిత వైవిధ్యాన్ని అక్షరీకరించిన నెరూడా. నా కవిత్వంలోనూ తెలియకుండానే ప్రేమ, విప్లవం వంటి విభిన్న కోణాలను చిత్రించేప్పుడు నెరూడా ధోరణి వచ్చేస్తుంటుంది. ఇది ఆయనతో ఏ విధంగానూ పోల్చుకోవడం కాదు, ఆయన ముద్రను చెప్పడమే. నా జీవితానికి రచనలకు స్ఫూర్తి నిచ్చిన రచయితల్లో వీరందరినీ చెప్పవలసిందే. ★

కవిత్వమ్

వడ్డనలు

పెట్రోలు... డీజిలు.. గ్యాసు
ధరలు మళ్లీ పెరిగాయి!
ఇది కొత్తేమీ కాదు!
ప్రభుత్వోద్యోగులకు
ఏటా రెండు విడతలు
డి.ఏ ఇచ్చినట్లు
వీటిని పెంచడం
ఆనవాయితీ అయింది!
అదేమంటే...
ప్రజల సగటు ఆదాయం
పెరిగిందని మంత్రుల ఉవాచ!
మోసే బరువు గాడిదకే తెల్సు!
దాన్ని తోలే ఓనరుకేం ఎరుక?
ధరలు పెంచేవారిదేం పోయె!
కొనుగోలు శక్తిలేనివాడు
దిక్కు తోచక
చతికిలపడతాడు!
భరించలేని సామాన్యులు
బడుగు బలహీనవర్గాలు
గగ్గోలు పెడతాయి!
నాలుగు చేతులా ఆర్జించే
వారికి పెంపు ఒక లెక్కా?
దాచుకున్న నల్లధనాన్ని
వెలికితీసి వెచ్చిస్తారు!



కలవారికి నాయకులకు
'సబ్సిడీ' ఉండనేవుంది!
ఆర్థిక పరంగా బక్కచిక్కినవాడు
'లబోదిబో'మంటాడు!
మరో రెండేళ్లు గడిస్తే
కట్టెలు బొగ్గుల వాడకం
పునరావృతమౌతుందేమోనని
మహిళలు వాపోతున్నారు
దిగులు వారిని కృంగదీస్తోంది!
లంచావతారమెత్తక తప్పదని
ఉద్యోగులు డెసిషన్ కొచ్చేస్తున్నారు!
ఇది వడ్డనల రాజ్యం కదా!
ఎవరెంత గొంతు చించుకున్నా
నిరసన ప్రదర్శనలు చేసినా
దిష్టిబొమ్మలు దహనం చేసినా
ర్యాలీలు నిర్వహించినా
ప్రయోజనం శూన్యం!
ఈ 'రకం' డ్రామాలు ఆపి
సర్వులకూ ఉపయోగపడే
మార్గాన్వేషణ చేయడం
మార్గదర్శక సూత్రాలు పాటించడం
అత్యంత అవసరం!
అందరికీ ఆమోదయోగ్యం!!
ప్రత్యామ్నాయాల ఆలోచన తప్పనిసరి!!!

-ఎస్.వివేకానంద

కార్పొరేట్ కలలు

జీవితమంటే మేధస్సుని
పరాయివాడి పంచన తాకట్టు పెట్టి
వాడి మోచేతి నీళ్లు తాగడమే అని
భ్రమించే వాళ్ల కళ్ల నిండా
కార్పొరేట్ కలలే!

వాళ్ల దృష్టెప్పుడూ వాడు
ఎరగా వేసే డాలర్ రాశులవైపే!
ఉదయించబోయే కలల పంట కోసం
ఆశల సౌధాన్ని నిర్మించే అలుపెరగని
శ్రామికులు వాళ్లు
పరాయి దేశంపై మోజుని పెంచే
పాఠశాలల కోసం!
డాలర్ల విలువను చెప్పే చదువులకోసం
అమ్మపాలు తాగే వయసు నుంచే
ఐఐటి శిక్షణనిచ్చే కార్ఖానాల కోసం!
వాడు విస్తరించే వ్యాపారపు సామ్రాజ్యంలో
దాస్యం చేసే కూలీలనుత్పత్తి చేసే
కర్మాగారాల కోసం!!
పసితనం వీడని మెదళ్లకు
వ్యక్తిత్వ వికాసాన్ని నేర్పే నిపుణుల కోసం
అన్వేషించే నిరంతరాన్వేషకులు వాళ్లు!!
వాడిప్పుడు పుడుతూనే పద్మవ్యూహంలోకి
ప్రవేశించే అభిమన్యుడు!!

- శ్రీలక్ష్మీ ప్రశాంతి కడెం



బెండకాయ బజ్జీ

కావలసిన పదార్థాలు

బెండకాయలు - పావుకిలో
శనగపిండి - పావుకిలో
పచ్చిమిర్చి - 6
అల్లం -అంగుళం ముక్క
జీరకర్ర - కొద్దిగా
ఉప్పు - తగినంత
నూనె - వేయించడానికి సరిపడా

తయారుచేసే పద్ధతి

బెండకాయలు తొడిమలు కోసి బాగా కడగాలి. వీటిని ఇష్టప్రకారం కాయలుగానైనా వుంచొచ్చు. లేదా కోసుకోవచ్చు. పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు నూరి శనగపిండిలో వేసి పలుచగా కలపాలి. ఈ పిండిలో బెండకాయల్ని ముంచి తీసి నూనెలో వేయించాలి. పూర్తి బెండకాయల్ని వేసేటప్పుడు కొంచెం ఎక్కువసేపు వేగనివ్వాలి.

బెండకాయ పకోడి

కావలసిన పదార్థాలు

బెండకాయలు - పావుకిలో
శనగపిండి - పావుకిలో
ఉల్లిపాయలు - 100 గ్రా
అల్లం - అరంగుళం ముక్క
జీలకర్ర - కొద్దిగా
పచ్చిమిర్చి - 4
సోడా - చిటికెడు
ఉప్పు - తగినంత
నూనె - వేయించడానికి సరిపడా

తయారుచేసే పద్ధతి

బెండకాయలు, ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి, సన్నగా తరిగి పెట్టుకోవాలి. శనగపిండిలో తరిగిపెట్టుకున్న ముక్కలన్నీ వేయాలి. అందులోనే ఉప్పు, జీలకర్ర, సోడా కూడా వేసి నీళ్లు పోసి కొంచెం పలచగా కలుపుకోవాలి. కాగుతున్న నూనెలో ఈ పిండిని చిన్నగా చిదిమితే బెండకాయ పకోడీలు తయారవుతాయి.

అరటిపువ్వు వడ

కావలసిన పదార్థాలు

అరటిపువ్వు - 1
శనగలు (పొట్టుతో) - పావుకిలో
ఉల్లిపాయలు - 3
పచ్చిమిర్చి - 6
అల్లం - చిన్న ముక్క
కొత్తిమీర - కొద్దిగా
కరివేపాకు - 2 రెమ్మలు
కొబ్బరి తరుగు - చిన్న కప్పు
ఉప్పు - తగినంత
నూనె - వేయించడానికి సరిపడా

తయారుచేసే పద్ధతి

అరటిపువ్వును ఉడకబెట్టాలి. శనగలు నానబెట్టి మెత్తగా రుబ్బాలి. పచ్చిమిరపకాయలని ముక్కలు కోసి వేసుకోవచ్చు. లేదా నూరుకోవచ్చు. అలాగే అల్లం కూడా కోరిన కొబ్బరి, కరివేపాకు, కొత్తిమీర, ఉప్పు అన్నీ కలిపి ముద్ద కింద చెయ్యాలి. దీన్ని కొద్ది కొద్దిగా తీసుకుని వడల్లాగా చేసి నూనెలో వేయాలి.

అరటి దూట వడ

కావలసిన పదార్థాలు

అరటి దూట - 1 మూరెడు, కొబ్బరి - 1 చిప్ప
శనగపప్పు - 200 గ్రా, మినప పప్పు - 10 గ్రా
పచ్చి పప్పు - చిన్న కప్పు
కొత్తిమీర - చిన్న కట్ట
ఉప్పు - తగినంత, నూనె - తగినంత

తయారు చేసే పద్ధతి

అరటి దూటని చక్రాలుగా కోసి, దానిని మళ్లీ సన్నగా తరగాలి. నీళ్లల్లో తరిగితే చేతులు పాడవ్వవు. శనగపప్పు, మినప పప్పు మెత్తగా రుబ్బాలి. కొబ్బరి కోరు అన్నీ కలిపి ముద్దగా చెయ్యాలి. పచ్చిమిరపకాయ ముక్కలు, ఉప్పు, కొత్తిమీర తగు పాళ్లలో కలిపి ఈ ముద్దని చిన్న చిన్న వడలుగా చేసి నూనెలో వెయ్యాలి.



"సినిమా క్లైమాక్స్ వరుసగా మూడు రోజులు కాల్‌షీట్స్ సావిత్రి కేటాయించారు. ఆమె పిచ్చిదై ఏడ్వటం, నవ్వడం, నవరసాలను ఒకేసారి ప్రదర్శించాల్సిన సన్నివేశాలు అవి. ఆ సన్నివేశాల చిత్రీకరణ రాత్రిపూట పెట్టుకోమని చెప్పింది. అలాగే ప్లాన్ చేశాం. ఆ సమయంలో తనను ఎవరూ పలకరించవద్దని కూడా ముందే చెప్పింది.

షెడ్యూల్ ప్రకారం ఆ మూడు రోజులు రాత్రి షూటింగ్ జరిగింది. ఆ సన్నివేశాల్లో ఆమె అత్యద్భుతంగా నటించింది. హృదయాంతరాల్లోంచి కట్టలు తెంచుకుని పాత్రలో లీనమై ఏడ్చేసింది. పిచ్చిదిగా మారిపోయింది. సావిత్రి నటనా విశ్వరూపం అప్పుడు కళ్ళారా చూశాం. ఆ సీన్లు బాగా పండాయని అందరూ చెప్పుకున్నారు"

చిరకాలం మిగిలిన సావిత్రి నటన

- మండల్‌రెడ్డి కొండల్‌రెడ్డి

మాది నల్గొండ జిల్లా సోలిపేట. భూస్వామ్య కుటుంబం అయినా చిన్నప్పటి నుంచి ప్రజాస్వామిక భావాలు, కళాభిరుచి ఏర్పడ్డాయి. తెలంగాణా పోరాట యోధుడు బి.ఎన్.రెడ్డి మా బావ. నేను మాత్రం చిన్న తనంలోనే కాంగ్రెస్ వాదిగా నిజాం వ్యతిరేక పోరాటాల్లో పాల్గొన్నాను. చిన్నప్పుడే సినిమాల పట్ల ఆసక్తి, మోజు ఏర్పడ్డాయి. పదవ తరగతి పరీక్ష తప్పడం, బలవంతపు వివాహం వంటి పరిణామాల నేపథ్యంలో చెప్పకుండా వెళ్లి సికింద్రాబాద్‌లో మా బంధువు నడుపుతున్న సినీ పంపిణీ సంస్థలో చేరాను. ఆ రోజుల్లోనే మా సంస్థ విడుదల చేసిన 'మానవతి' సినిమా ప్రదర్శన సందర్భంగా సికింద్రాబాద్ రాజేశ్వరీ థియేటర్‌లో ఆపరేటర్ ఒక భాగం ప్రదర్శించకుండా తీసేయడం గమనించాను. ఏమంటే అది బాగాలేదు అన్నాడు. నిజంగానే పరిశీలిస్తే అది బాగాలేదు. ఆ విధంగా ఆపరేటర్ ద్వారా నాకు ఎడిటింగ్ ప్రాధాన్యత తెలిసింది.. కింగ్‌కోఠి స్కూలులో ఫైన్ ఆర్ట్స్ అభ్యసించాను.. సినీ అడ్వాన్స్ అనే పత్రికలో సత్యజిత్‌రే 'పథేర్ పాంచాలి' గురించి చదివి దాని కోసమే కలకత్తా వెళ్లి చూసి కొత్త లోకాలను కనుగొన్నంత తృప్తి చెందాను. తర్వాత నా జీవితం అనేక మలుపులు తిరిగింది. నా బాల్య మిత్రుడు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి అప్పటికి కాంగ్రెస్ నాయకుడుగా ఎదిగాడు గనక ఆయనకూ సాహిత్యాసక్తి వుండేది గనక సినిమా తీసే ప్రయత్నంలో ముందుకొచ్చాడు. ఎం.సత్యనారాయణరావు (ఎమ్మెస్), పాల్వాయి గోవర్ధనరెడ్డి, జి.విద్యాసాగర రెడ్డి తదితరులతో కలిసి సినిమా నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నాము. హైదరాబాదులో తొలిసారి నిర్మితమైన 'మా ఇంటి మహలక్ష్మి' దర్శకుడు గుత్తా రామినీడును కలిసి మాట్లాడాము. ఆ రోజుల్లో 'దేవదాసు, బాటసారి, ఆరాధన, ఆత్మబలం' వంటి చిత్రాలన్నీ బెంగాలీ కథల ఆధారంగా రూపొందాయి. మేము కూడా బెంగాలీ కథను తీసుకోవడం మంచిదని భావిస్తే రామినీడు బలపర్చాడు.

మేము కలకత్తా వెళ్లి చూస్తే ప్రసిద్ధ కథానాయిక సుచిత్రాసేన్ నటించిన విజయవంతమైన చిత్రం 'దీప్ జలే జాయ్' బాగా నచ్చింది. హక్కులు తీసుకున్నాము. దాని కాపీ తీసుకువచ్చి అగ్ర కథానాయకుడు అక్కినేని నాగేశ్వరరావుకు గన్ ఫౌండ్రీలోని లైట్‌హౌస్‌లో సినిమా చూపించి నటించాల్సిందిగా కోరాము. ఇది నాయికకు ప్రాధాన్యత వున్న చిత్రమనీ పైగా ప్రయోగాత్మకంగా వున్నందున సామాన్య ప్రేక్షకులకు నచ్చుతుందో లేదో ఆలోచించాలని ఆయన అన్నారు. నాయిక పాత్రకు మాత్రం సావిత్రి పేరును సూచించడమే కాక ఆమెను ఒప్పించారు. అభినయపరమైన సంతృప్తి కోసం ఇలాటి పాత్రలు తప్పక చేయాలని ఆమెకు తాను చెప్పినట్టు ఆయన తర్వాత వెల్లడించారు. దక్షిణ భారతంలోనే నాటి అగ్రనటిగా సావిత్రి పారితోషికం ఎక్కువగానే వుండేది. అయితే జమున కూడా అంతే అడగడంతో సావిత్రితోనే తీయాలని నిర్ణయించుకున్నాం.

మద్రాసులో సావిత్రికి ఆ సినిమా చూపించాం. ఆమెకు చాలా బాగా నచ్చింది. నర్సు పాత్రలో తాను తప్పక నటిస్తానని చెప్పింది. అంత త్వరగా ఆమె ఒప్పుకుంటుందని మేం ఊహించలేదు. ఆమె ఒప్పుకోవడంతో మాలో ఉత్సాహం పెరిగింది. (బాక్స్ 2)

సినిమాలో ఆరు పాటలున్నాయి. మొదట సి. నారాయణరెడ్డితో పాటలు రాయిద్దామనుకున్నాం. కానీ అందరం కొత్త. పాటల రచయిత కూడా కొత్తవాడైతే ఎలా?.. అన్న ఆలోచనతో నాలుగు పాటలు మల్లాది రామకృష్ణశాస్త్రితో, ఒక్కోపాటను కొసరాజు, ఆరుద్రతో రాయించాం.

మద్రాసులో సావిత్రి ఇంటికి దగ్గరలో ఘంటసాల బంగళా మొదటి అంతస్తు ఖాళీగా వుంటే... అద్దెకు తీసుకుని ప్రొడక్షన్ ఆఫీసు తెరిచాం. అక్కడ నేనే ఉండేవాడిని. మొదటగా పాటల కంపోజింగ్, మ్యూజిక్ సెషన్స్ ఏర్పాటు జరిగింది. పురుషోత్తమరెడ్డికి చెందిన జీపునే మద్రాసులో ప్రొడక్షన్ పనికోసం వాడాం. అందులో వెళ్ళి మల్లాది గారిని వారింటి నుండి తీసుకొచ్చేవాడిని. అశ్వత్థామ స్వరాలు సమకూర్చేవారు. "దీక్ష" చిత్రంలో "పోరా బాబు పో" వంటి పాటలు పాడిన ఎంఎస్ రామారావు అంటే నాకు చాలా ఇష్టం. ఆయనతో ఒక్క పాటైనా పాడించాలని రాజమండ్రిలో ఎం.ఎస్. రామారావును కలిశాం.

ఆయన తిరిగి మద్రాసుకు రావడానికి అంత సుముఖత చూపలేదు. అయినా మా అభిమానాన్నీ, ఆకాంక్షల్నీ పదే పదే చేసిన విజ్ఞప్తుల్ని మన్నించి మొత్తం మీద మా సినిమాలో పాడేందుకు అంగీకరించారు. మిగతా పాటలు ఘంటసాల పాడారు. సునంద అనే నూతన గాయనిని ఆ రోజుల్లో మేం పరిచయం చేసి పాడించాం.

అక్కినేని నిరాకరించడంతో మా జిల్లాకు చెందిన కాంతారావును హీరోగా తీసుకున్నాం. బాలయ్య, హరనాథ్ మరికొందరిని కూడా బుక్ చేసుకున్నాం. సెకండ్ హీరోయిన్‌గా శోభను తీసుకున్నాం. ఆమె చాలా అందమైన నటి. ఆసుపత్రిలో హాస్య పాత్రలకు గాను రమణారెడ్డి, బాలకృష్ణ, కుటుంబరావు, నల్ల రామ్మూర్తి, సీతారాం వంటివారిని తీసుకున్నాం. రాజబాబు వేషం కోసం మా దగ్గరకు వచ్చినపుడు ఏదైనా హాస్య సన్నివేశం చేయగలవా అంటే చేసి చూపించాడు. ఆయనను కూడా మేమే ఈచిత్రంతో తెరకు పరిచయం చేశాం.

ఒకరోజు మేం మా ఆఫీసు నుంచి జీపులో వీనస్ స్టూడియోకు బయలుదేరాం. కొంతదూరం వెళ్ళాక మా జీపును ఓవర్‌టేక్ చేస్తూ సావిత్రి కారు దూసుకువెళ్ళింది. సరదాగా ఆ విషయం ఆమెతో ప్రస్తావించగా... మీరు నిర్మాతలు.. మీ దగ్గర నేను పనిచేస్తున్నాను... సెట్‌లోకి మీకన్నా ముందు రావడం నా ధర్మం... అందుకే నేనే వేగంగా పోనివ్వమన్నానని అంది. ఇది వృత్తి పట్ల, వ్యక్తుల పట్ల ఆమెకున్న గౌరవం, మన్నన తెలుస్తున్నాయి.

ఇలాంటి మరికొన్ని సంఘటనలు జరిగాయి. ఆమె ఔన్నత్యం బయటపడింది. ఏమాత్రం అహంభావం లేకుండా ఆమె మేం కొత్త వాళ్ళమని తెలిసినా ఎంతో గౌరవంగా ప్రవర్తించింది.

సినిమా క్లైమాక్స్ వరుసగా మూడు రోజులు కాల్‌షీట్స్ సావిత్రి కేటాయించారు. ఆమె పిచ్చిదై ఏడ్వటం, నవ్వడం, నవరసాలను ఒకేసారి ప్రదర్శించాల్సిన సన్నివేశాలు అవి. ఆ సన్నివేశాల చిత్రీకరణ రాత్రిపూట పెట్టుకోమని చెప్పింది. అలాగే ప్లాన్ చేశాం. ఆ సమయంలో తనను

'చివరికి మిగిలేది'లో సావిత్రి

ఎవరూ పలకరించవద్దని కూడా ముందే చెప్పింది.

షెడ్యూల్ ప్రకారం ఆ మూడు రోజులు రాత్రి షూటింగ్ జరిగింది. ఆ సన్నివేశాల్లో ఆమె అత్యద్భుతంగా నటించింది. హృదయాంతరాల్లోంచి కట్టలు తెంచుకుని పాత్రలో లీనమై ఏడ్చేసింది. పిచ్చిదిగా మారిపోయింది. సావిత్రి నటనా విశ్వరూపం అప్పుడు కళ్ళారా చూశాం. ఆ సీన్లు బాగా పండాయని అందరూ చెప్పుకున్నారు.

అక్కినేని నాగేశ్వరరావు ఇటీవల 'మాటీవి'లో ఒక కార్యక్రమంలో బెంగాలీ నటి సుచిత్రాసేన్ నటన, 'ఖామోష్' చిత్రంలో వహీదా రెహమాన్ నటన, తెలుగులో 'చివరికి మిగిలేది' చిత్రంలో సావిత్రి ఈ ముగ్గురి నటీమణుల నటనా వైదుష్యాన్ని ప్రేక్షకులకు చూపారు. ముగ్గురిలో సావిత్రి నటన అద్భుతం. అమోఘం అని అక్కినేని వ్యాఖ్యానించారు.

"ఎ లెజెండరీ ఆక్ట్రెస్ మహానటి సావిత్రి" అన్న శీర్షికతో 2009వ సంవత్సరంలో వి.ఆర్. మూర్తి (న్యూయార్క్), వి. సోమరాజు (హైదరాబాద్) 600 పేజీల ఒక ఆంగ్ల పుస్తకం ప్రచురించారు. ఆ పుస్తకం కవర్ పేజీపై 'చివరకు మిగిలేది' క్లైమాక్స్ స్టిల్‌ను ఉపయోగించారు. చివరకు మిగిలేది చిత్రంలోని సావిత్రి నటనను ఆ పుస్తకంలో ప్రత్యేకంగా ప్రస్తావించాను.

ఈ చిత్రం పేరుపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. నేను "చివరికి మిగిలేది!" అనే పేరు సూచించాను. అది పురుషోత్తమరెడ్డికి నచ్చలేదు. పైగా అ పేరుతో బుచ్చిబాబు రాసిన నవల బాగా ప్రసిద్ధం. అయితే అప్పటికే పరిశ్రమలో ఆ పేరు పాకి పోయింది. కనక చివరికి మిగిలేది అన్న పేరునే ఖాయం చేశాం.

1960 అక్టోబర్‌లో సినిమా విడుదలైంది. కలకలం ప్రారంభమైంది. సగటు ప్రేక్షకునికి ఈ సినిమా అర్థం కాలేదు. సైకలాజికల్ కథాంశం కావడం వల్ల వీళ్ళకు పిచ్చి పట్టిందా? ఇలాంటి సినిమా తీశారని ప్రేక్షకులు కోపగించుకున్నారు. దాంతో చాలా థియేటర్లలో వారం రోజుల్లోనే సినిమా తీసేశారు.

అయితే హైదరాబాద్, కాకినాడ, విశాఖపట్నం కేంద్రాలలో మాత్రం నాలుగు వారాలు ఆడింది. దీనికి కారణం అక్కడ వైద్య కళాశాలలు ఉండటం. విద్యార్థులు కొత్తదనాన్ని ఆహ్వానించడం. సబ్జెక్ట్ కూడా మెడికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉండటం చేత ఈ మూడు కేంద్రాల్లో 30 రోజులు ఆడింది.

హైదరాబాద్ సాగర్ సినిమా థియేటర్‌లో మా సినిమాను పి.వి. నరసింహారావు, భీంరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్)తో కలిసి చూశారు.

పి.వి. నరసింహారావు చూసి ఇది మేధావులకు సంబంధించిన సినిమా అని వ్యాఖ్యానించారట. మా బి.ఎన్. మరుసటి ఆట కూడా వెంటనే చూసి అర్థం చేసుకోవడానికి

ప్రయత్నం చేశాడు. టిఎల్ కాంతారావు ప్రభాకర రెడ్డి వంటి నటులు కొందరు దర్శకులు వున్నా తెలంగాణా వారు చిత్రాలు నిర్మించడం అప్పటికి పెద్దగా లేదు. అందుకే హైదరాబాద్ వాళ్ళు సినిమా తీశారని కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు చాలామంది పురుషోత్తమరెడ్డి మిత్రులు ఆ సినిమా చూశారు. చాలామందికి సినిమా అర్థం కాలేదన్న టాక్ వచ్చింది. ఏమైతేనేమి సినిమా ఆర్థికంగా అట్టర్ ఫ్లాప్ అయింది. అయితే... మద్రాసులోని సౌత్ ఇండియా ఫిలిం జర్నలిస్టుల సంఘం ఆ సినిమాకు ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకత్వం అవార్డులను ప్రకటించింది. అది కొంత ఊరట. మొత్తం మీద ఇది ప్రయోగాత్మకమైన సినిమా అని తేలిపోయింది. ముఖ్యంగా అందులో సావిత్రి నటన అద్భుతమని పేరొచ్చింది.

ఆర్థికంగా నష్టం వచ్చినందున తర్వాత మా సంస్థ మంజరీ ఆర్ట్స్ కొనసాగలేదు గాని మేము విభేదాలు లేకుండానే విడిపోయాము. కాని పన్ను బకాయి మాత్రం మిగిలిపోయింది. దానిపై కేసు విచారణకు వచ్చినపుడు న్యాయమూర్తిగా అమరేశ్వరి వున్నారు. మా చిత్రం గురించి వినగానే ' ఈ పిల్లలు అంత మంచి చిత్రం తీశారా' అని ఆశ్చర్యం వెలిబుచ్చారు. ఆమె దాన్ని రెండు సార్లు చూశారట! మాకు బకాయి చెల్లించడానికి నెలరోజులు వ్యవధి ఇచ్చారు. అంత మంచి చిత్రం తీశామన్న సానుభూతితోనే అలా చేశారని అందరూ అన్నారు.

తర్వాత చాలా కాలానికి జగ్గయ్య కృష్ణకుమారి తదితరులతో 'వీలునామా' అనే సస్పెన్స్ చిత్రం తీశాను. బాగా ఆడింది గాని ఒక పంపిణీ దారుని దివాళాకారణంగా రావలసిన డబ్బు రాలేదు. ఆ విధంగా జయాపజయాలతో నిమిత్తం లేకుండా రెండు సినిమాలు నష్టాన్నే ★

క్రైమ్ కథ

సాక్షి

"సార్ నాకళ్లముందే హత్య జరిగింది. ఇద్దరు పెనుగులాడుకున్నారు. ఒకడు కత్తితో పొడవగా పొట్టలోంచి పేగులు బయటికి వచ్చేసాయి. పాపం నేలమీద పడి గిలగిల కొట్టుకుని చచ్చాడు. నాకు భయంగా ఉంది. వెంటనే రండి....." గజగజలాడి పోతూ ఫోన్‌లో పోలీసులకు చెప్పి రిసీవర్ టేబిల్‌మీద పడేసింది శ్రీలత.

ఆమె తన ఇంటిముందు జరిగిన అరుపులకు తన భర్తనెవరో ఏదో చేసేస్తున్నారని తలుపులు తెరిచి చూసింది. వీధి లైట్ వెలుగులో ఇద్దరిని చూసింది. ఎవరో అనామకులు. పెనుగులాడుతున్నారు. ఒకడు చేతిలో కత్తితో ఎదుటివాడి పొట్టను చీల్చేసాడు. ఆ దృశ్యం చూసి కళ్లు తిరిగాయి. తూలుతూ అలానే బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయి పడిపోయింది. కొద్దిసేపటికి తెలివి వచ్చాక పోలీసులకు చెప్పిందేకాని తన చిరునామా చెప్పలేదు. తను తలుపులు వేయకపోయినా తలుపులు వేసి గొళ్లెం ఎవరు పెట్టారా అని ఇంట్లోకి చూసింది. ఎవరో వచ్చారు. క్యాంప్ వెళ్లిన భర్త రాడు. మరెవరు చొరవగా లోపలకి వచ్చారు. మైగాడ్ ఆ హంతకుడు వచ్చాడా అని తలచుకుని భయంతో గజగజలాడిపోయింది.

సన్నగా మూలుగుతూ వచ్చి నిలబడ్డాడు హంతకుడు. అరవబోయింది. ఆమె పెదాలు చేత్తో మూసేసి "అరవకు. నిన్నేమీ చేయను. నాకు ఈరాత్రికి షెల్టర్ ఇవ్వు. వేకువజామున వెళ్లిపోతాను. నువ్వు పోలీసులకు హత్య గురించి చెప్పావు. నీ చిరునామా చెప్పలేదు. పైగా ఇలాంటి ఫోన్లు పోలీసులకు ఆకతాయిలు చేస్తుంటారు. వారు వెంటనే కదలిరారు కనుక ఈరాత్రి నాకు పోలీసుల వలన ఆపదలేదు. నన్ను నమ్ము. నీకు నా నుంచి ఆపద ఉండదు. మనిషిని చంపిన పాపంతో విలవిలలాడుతున్నాను"

శ్రీలతకు నాలుక తడారిపోయింది. దాహం అని దీనంగా చేతితో చూపింది. "నీవే పట్టుకునిరా చెప్పానుగా నిన్నేమీ చేయను" అని చెప్పి వదిలాడు.

ఫ్రిజ్‌లోంచి రెండు వాటర్‌బాటిళ్లు తెచ్చి ఒకటి అతడికి ఇచ్చి తను కూడా తాగింది. ఇద్దరు తాగాక కుదుట పడ్డారు. "నాకు భయంగా ఉంది. నిన్ను చూస్తేనే చచ్చేంత భయంగా ఉంది. ప్లీజ్ వెళ్లిపో! అరిచి దూరంగా ఉన్న ఇరుగు పొరుగు వారిని పిలిచే ఓపిక నాకు లేదు. నువ్వు ఇలాఉంటే నాగుండె ఆగుతుంది" చేతులు జోడించింది.

తెరలుతెరలుగా నవ్వాడు హంతకుడు. ఆ వెంటనే భోరున ఏడ్చాడు.

"నాలో యమకింకరుడుని చూస్తున్నావు. ఓపికగా విను. నేను కిరాయికి చంపేవాడిని కాను.



"ఎందుకలా చెప్పావు? నన్ను ఎందుకు రక్షించావు?"

"నేను తప్పు చెప్పలేదు. నిన్ను రక్షించలేదు. నువ్వు ఒక హత్య చేశావు. చంపుతుండగా చూసిన నన్ను రేపటి సాక్ష్యం లేకుండా చేసుకోవాలని, స్పృహలో లేని నన్ను నా ఇంట్లోకి వచ్చిన నువ్వు చంపేసి ఉండాలి. అలా చేయలేదు. నాపట్ల తప్పుగా ప్రవర్తించలేదు. నన్ను భయపెట్టలేదు. అందుకే నిన్ను ఈ రాత్రి తల దాచుకోవడానికి మానవత చూపాను."

నాప్రాణానికి ప్రాణమైన మాఅక్కను మూడేళ్లక్రితం కిరాతకంగా చంపేశాడు. నాచేతిలో చచ్చిన నా బావ. వారం క్రితం నాఅక్క హత్యకేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఇప్పుడు మరో అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడుతున్నాడు. వాడు నా అక్కను పెట్టిన హింసలు పరమ భయంకరం. వాడికి ఏ కొంత శిక్ష పడినా పిల్లనెవరు ఇవ్వకపోదురు. వాడు నిర్దోషిగా విడుదలవడంతో నా అక్క కంటే చిన్నదాన్ని వాడికి ఇవ్వడానికి ఆమె తల్లితండ్రులు ముందుకు వచ్చారు. నా అక్క గతి ఎవరికి పట్టకూడదు. నిద్రిస్తున్న నాఅక్క తలపై మోది పెట్రోల్ పోసి కాల్చేసిన పరమ కిరాతకుడు. అందుకే వాడ్ని చంపేశాను. నేను ఎవరిని హింసించే వాడిని కానేకాను"

ఆమాటలకు ఒక్కసారి ఆమెలో భయం పోయి, ఆ కథలో లీనమయ్యింది. హంతకుడిని డిమ్ బల్బులో తీక్షణంగా చూసింది.

"ఎందుకలా చేశాడు?"

"వాడికి డబ్బు పిచ్చి. దానికి తోడు అనుమానం వాడిలో పిశాచాన్ని రేపుతుంది. వాడు బతకకూడదు. వాడు నేలమీద ఉంటే మరికొంతమంది ఛస్తారు."

మౌనంగా అతడినే చూసింది.

అంతలోనే తలుపులు చప్పుడయ్యాయి. 'ఓపెన్ ద డోర్' అని అరుస్తున్నారు పోలీసులు.

అటు వెళ్లబోయాడు హంతకుడు "ఆగు నువ్వాగదిలో నిద్ర నటించు. నేనే తలుపులు తీసి వారికి చెబుతాను" లో గొంతులో చెప్పింది. హంతకుడు పక్కగదిలోకి వెళ్లిపోయాడు.

తలుపులు తెరిచింది "నీవేనా ఫోన్ చేసి హత్య గురించి చెప్పింది. హంతకుణ్ణి చూశావా?" అని ఇన్‌స్పెక్టర్ అడిగి పూలమొక్కల్లో పడున్న శవం వైపు చూసాడు.

తాను చూసినదంతా చెప్పింది. ఇంట్లో ఒంటరిగా ఉన్నందున నాకు భయం వేసింది. అందుకే హత్య గురించి చెప్పాను కానీ, చిరునామా చెప్పలేదు. కాలర్‌లో నీఫోన్ నెంబరు చూసి ఎంక్వయిరీ చేసి చిరునామాను పట్టాం. నీకు రక్షణగా మహిళ కానిస్టేబుల్‌ని పంపనా?"

"వద్దు తలుపులు వేసుకుంటాను. నా టెన్షన్ తగ్గింది"

"రాణాకు రమ్మంటే రావాలి. హంతకుణ్ణి చూసిన ప్రత్యక్ష సాక్షివి. హంతకుణ్ణి గుర్తుపట్టేది నువ్వే. అనుమానితులను తీసుకుని వస్తాం. ఆ పెరేడ్‌కు హాజరు కావాలి" అని చెప్పి శవం తరలింపుకు అక్కడ జరగాల్సిన పనులు మిగతా వాళ్లకు అప్పగించి ఇన్‌స్పెక్టర్ వెళ్లిపోయాడు.

శ్రీలత తలుపులు వేసుకుని గదిలోకి వచ్చింది.

హంతకుడు నేలమీద కూర్చుని ఆమె వైపు చూసాడు

"ఎందుకలా చెప్పావు? నన్ను ఎందుకు రక్షించావు?"

"నేను తప్పు చెప్పలేదు. నిన్ను రక్షించలేదు. నువ్వు ఒక హత్య చేశావు. చంపుతుండగా చూసిన నన్ను రేపటి సాక్ష్యం లేకుండా చేసుకోవాలని, స్పృహలో లేని నన్ను నా ఇంట్లోకి వచ్చిన నువ్వు చంపేసి ఉండాలి. అలా చేయలేదు. నాపట్ల తప్పుగా ప్రవర్తించలేదు. నన్ను భయపెట్టలేదు. అందుకే నిన్ను ఈ రాత్రి తల దాచుకోవడానికి మానవత చూపాను."

హంతకుడు ఆమెను చూస్తునే నేలమీద వాలాడు. వేకువ జామున లేచి ఆమె కోసమైనా పోలీసులకు లొంగిపోవాలనుకున్నాడు.

- యర్నాగుల సుధాకరరావు

ఏం కావాలో చిన్నారులకు తెలుసు



సృజనకు 7 సంవత్సరాలు. ఆమె ఇప్పుడు ఫస్టుక్లాసు చదువుతోంది. వాళ్ల అమ్మానాన్న ఆమెను ట్యూషన్‌లో కూడా జాయిన్ చేశారు. మొదటి రోజు ట్యూషన్‌కు వెళ్లింది. వాడిపోయిన ఆ లేత మొహంలో బాధ, ఆ చిన్నారి కళ్ల చుట్టూ నల్లటి వలయాలు, వీపు మీద వేళ్లాడుతున్న బరువాటి బ్యాగ్ చూసి వాళ్ల ట్యూషన్ టీచర్ ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. ఏమైందని టీచర్ బాధగా అడిగింది. అంత అలసటలోనూ ఒక చిన్న నవ్వు నవ్వి "నేను స్విమ్మింగ్ క్లాసు నుంచి వస్తున్నాను" అని చెప్పింది. అంతేకదా అనుకుని "స్కూలుకు వెళ్లిరాగానే స్విమ్మింగ్ క్లాసులకు వెళ్లడం వల్ల నీరసంగా ఉన్నావు. కాసేపు అలసట తీర్చుకుని నెమ్మదిగా హోంవర్కు చేసుకో" అని చెప్పింది.

"నెమ్మదిగా చేయడానికి లేదు టీచర్. ఎందుకంటే నేను మళ్లీ ఏడింటికల్లా డ్యాన్స్ క్లాసుకు వెళ్లాలి. డ్రైవర్ ఆరున్నరకల్లా వచ్చి నన్ను తీసుకెళ్తాడు" అని నిట్టూర్చింది. ఆ సమయంలో ఆ చిన్నారి మొహం చూసి టీచర్ కళ్లలో నీళ్లు తిరిగాయి. అయినా కాస్త నవ్వు మొహంతో "ఈ స్విమ్మింగ్ క్లాసులు, డ్యాన్స్ క్లాసులు రోజూ ఉండవు కదా?" అంది.

"లేదు సోమవారం, బుధవారం, శుక్రవారం మాత్రమే ఉంటాయి"

"అయితే మిగతా రోజులు నువ్వు చక్కగా ఆడుకోవచ్చు" అని సంతోషంగా అంది టీచర్.

కాని సృజన బాధతో చూపును నేలవైపు మరల్చి "మంగళవారం, గురువారం, శనివారం కరాటే క్లాసులు, సంగీతం క్లాసులు ఉన్నాయి" అని చెప్పింది. అది విన్న వెంటనే టీచర్ మొహంలో చిరునవ్వు మాయమవబోతుండగా "అయితేనేం ఆదివారం మొత్తం ఎంచక్కా అమ్మానాన్నలతో కలిసి పార్కులకో, అలా బయటికో వెళ్లొచ్చు కదా?" అని ఆ అమ్మాయి బాధను కాస్త తగ్గించాలని చూసింది.

"లేదు టీచర్ ఆదివారం ఉదయం డ్రాయింగ్ క్లాసుకు, సాయంత్రం కీబోర్డు క్లాసుకు వెళ్లాలి. అప్పటికే నిద్ర వచ్చేస్తుంది" ఉబికివస్తున్న కన్నీటితో చెప్పింది సృజన. దాంతో టీచర్ మనసులోనే చాలా బాధపడింది.

"ఈ రోజు నీకు పాఠాలు లేవు. కాసేపు కబుర్లు చెప్పుకుందాం" అని ఆ అమ్మాయి ఆ విషయం నుంచి తేరుకోవడానికి ప్రయత్నించింది టీచర్. "కానీ, అమ్మ ఈ రోజు రోమన్ సంఖ్యలు నేర్చుకోమంది. లేదంటే చాలా కోప్పడుతుంది" భయంగా చెప్పింది. టీచర్ వాళ్లమ్మతో మాట్లాడతానని చెప్పి ఆ రోజుకు బుక్స్ బ్యాగ్‌లో పెట్టింది.

అంత చిన్న వయసులో ఆ అమ్మాయిమీద అంత భారం వేయడం వల్ల టీచర్ చాలా బాధపడింది. చిన్నారి దురవస్థకు చింతించింది. తాను ఈ విషయంలో ఏదైనా చేయాలనుకుంది.

సృజనకు ఈ క్లాసులన్నిటిలో ఏవి ఇష్టమో మృదువుగా అడిగింది టీచర్. అప్పుడు సృజన ఎంతో సంతోషంగా "నాకు డ్రాయింగ్ క్లాసంటే చాలా ఇష్టం. డ్రాయింగ్ టీచర్ చాలా మంచిది. చాలా చక్కగా చెప్తుంది. ఇంకా పాడడమన్నా నాకు ఇష్టం. నిజానికి నాకు సింగర్ కావాలని ఉంది" చెప్పింది. ఆ పసివయసులో అంత స్పష్టతకు ఆమె చాలా ఆశ్చర్యపడింది. ఒక రెండు నిమిషాలలో ఆ పాప కోరికలేంటో తను తెలుసుకుంది. కానీ ఆమె తల్లిదండ్రులు ఎందుకు తెలుసుకోలేకపోయారో అర్థం కాలేదు. ఆ చిన్నారికి చేతనైన సాయం చేయాలనుకుంది. అది ఒక సామాజిక బాధ్యతగా తీసుకుని సృజన వాళ్ల అమ్మానాన్నలను మరుసటి రోజు కలిసింది. ఆమాట ఈ మాట మాట్లాడాక మెల్లగా "ఎందుకు సృజనకు ఒక్కసారిగా అన్ని క్లాసులు నేర్పిస్తున్నారు. అది ఆమె మీద ఎంత భారం మోపుతుందో తెలుసా?" అని వారిని అడిగింది.

దానికి సృజన తండ్రి కోపంగా "మేం ఇద్దరం చాలా పేద కుటుంబం నుంచి వచ్చాం. ఏదోవిధంగా మా చదువులు పూర్తిచేసుకుని ఆర్థికంగా స్థిరపడ్డాం. మేం చిన్నప్పుడు పొందనివి మా పిల్లలకు అందించడం తప్పా? అయినా మీరెవరు చెప్పడానికి?" అన్నట్లుగా అడిగాడు.

అప్పుడు టీచర్ ఒక చిన్న కథ చెప్పింది. "అనగనగా ఒక రైతు ఉండేవాడు. ఆయనకు ఒక కుక్క ఉండేది. ఆయన చాలా పేదవాడు. ఒక్కోసారి ఆ కుక్కకు ఏమీ పెట్టలేకపోయేవాడు. అది పస్తుండాల్సి వచ్చేది. దాంతో దాన్ని అడవిలో వదలాలని వెళ్తుంటాడు. అప్పుడు ఆయనకు ఒక కుండ నిండా బంగారం దొరుకుతుంది. దాంతో మళ్లీ కుక్కను తనతో తీసుకొచ్చుకుంటాడు. అప్పటి నుంచి ఆ కుక్కకు బాగా తిండి పెడతాడు. కొద్దిరోజుల్లోనే అది పుష్టిగా తయారవుతుంది. ఇంకా ఇంకా దానికి తినిపించాలని చూస్తాడు. బలవంతంగా పెడుతుంటాడు. అలా బలవంతంగా పెడుతుంటే ఒకరోజు దాని పొట్ట పగిలి అది చచ్చిపోతుంది".

"లక్ష్యం ఉండడం మంచిదే కానీ మీ పిల్లల జీవితాలలో మీరు జీవించాలని అనుకోవద్దు. వారికంటూ ఆలోచనలు, ఇష్టాలు ఉంటాయి. వాటిని తల్లిదండ్రులు గమనించాలి" అని మృదువుగా వారిని ఆలోచింపచేస్తుంది.

విషయాన్ని అర్థంచేసుకున్న సృజన తల్లిదండ్రులు సంగీతం, డ్రాయింగ్ క్లాసుల్లో మాత్రమే సృజన పేరు ఉంచి మిగతా వాటి నుంచి తీసేశారు. దాంతో సృజన చాలా సంతోషంగా ఉంటోంది. చక్కగా చదువుకుంటూ తనకిష్టమైన సంగీతం, డ్రాయింగ్ క్లాసుల మీద దృష్టి పెట్టింది.

నిజానికి తమకేం కావాలో పిల్లలకు స్పష్టంగా తెలుసు. కాకపోతే దానిని సరిగ్గా ఎలా చెప్పాలో తెలియదు. పెద్దవాళ్లు చెప్పినంత ఈజీగా చెప్పలేరు. వారి ప్రవర్తన, ముఖకవళికలను బట్టి తల్లిదండ్రులు వారికేం కావాలో అర్థం చేసుకుని ఆ దిశగా ప్రోత్సహిస్తే వారి మానసిక అభివృద్ధి పెరగడమే గాక సృజనాత్మకత బయటిపడి ఆ రంగంలో బాగా రాణిస్తారు. దాంతో పిల్లలు బాల్యాన్ని చక్కగా గడపడమేగాక జీవితంలోనూ చక్కగా స్థిరపడతారు.

★

చూద్దామా

బ్యాంకాక్

అదో రాజధాని నగరం. అందమైన వీధులతో, సమున్నత సౌధాలతో, అసంఖ్యాకమైన కార్లతో, విలాసవంతమైన హోటళ్లు, బార్లతో శోభిల్లుతూ వుంటుంది. నియాన్ దీపాల ఉజ్వల కాంతితో వెలిగిపోతూ వుంటుంది. సందడిగా వుండే వీడియోపార్లర్‌లతో, కంప్యూటర్ జోతిష్కులతో హడావిడిగా కనిపిస్తుంది. ప్రపంచంలోని పెద్ద పట్టణాలైన లండన్, న్యూయార్క్, లాస్‌ఏంజెల్స్‌లకు ఏ విధంగానూ తీసిపోదు. అంతేనా! కొన్ని విషయాలలో వాటిని మించిపోయే ఆ సుందరనగరం మరేదో కాదు. బ్యాంకాక్.

ఒక్కసారైనా చూడాల్సిందే

ఈ థాయ్‌లాండ్ రాజధానిని సందర్శించడం ఒక అపూర్వమైన అనుభూతేనని చెప్పుకోవచ్చు. ఓ వైపు బుద్ధ భగవానుని ప్రవచనాలు మారుమోగిపోతూ వుంటే, మరోవైపు ఆధునిక నాగరికత అందిస్తున్న అపారమైన భోగలాలసతను ప్రతిబింబించే నైట్‌క్లబ్బులు, డిస్కోపార్లర్లు, మసాజ్ సెంటర్లు, బార్లు జోరుగా వ్యాపారం చేస్తూ వుంటాయి. బ్యాంకాక్ బజార్లలో దొరకని వస్తువు వుండదు. ఆఖరికి పులిపిల్లల్ని, సింహపు కూనల్ని అమ్మే డిపార్టుమెంట్ స్టోర్ కూడా వుంది.

వీధులు విశాలంగావున్నా వందల కొద్దీ కార్లు, ట్రక్కులు ఇతర వాహనాల వల్ల తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతూనే వుంటాయి. ఈ రద్దీ మధ్య మెయిన్‌బజార్ మధ్యలో వున్న ఆలయంలో పద్మాసనం వేసుకుని కూర్చున్న బుద్ధభగవానుడు వుంటాడు. ధవళకాంతులీనుతూ, 30 అడుగుల ఎత్తున్న ఈ రత్నఖచిత బుద్ధవిగ్రహాన్ని ఒకటో రామరాజు ప్రతిష్ఠించాడు. 210 సంవత్సరాల క్రితం ఒకటో రామరాజు బ్యాంకాక్‌కు థాయ్‌లాండ్ రాజధాని గౌరవాన్ని కల్పించిన సందర్భంలో ఈ బుద్ధవిగ్రహ ప్రతిష్టాపన జరిగింది.

ఆలయాల నిలయం

బ్యాంకాక్‌ను ఆలయాల నిలయంగా అభివర్ణించవచ్చు. ఈ నగరంలో 400కు పైగా దేవాలయాలున్నాయి. వీటిలో బౌద్ధాలయాలే ఎక్కువని వేరే చెప్పనక్కరలేదు. ఎన్నో కాలువలతో, నదులతో చక్కని వాతావరణంతో సదా ఆహ్లాదకరంగా ఉంటుందీ నగరం. తెల్లవారటం ఆలస్యం, నగరంలోని వేలాదిమంది బౌద్ధసన్యాసులు మంత్రోచ్చారణ చేస్తూ నగర సందర్శనం ప్రారంభిస్తారు.

ఈనాడు ఇంతగా అభివృద్ధి చెందిన బ్యాంకాక్ 200 సంవత్సరాల క్రితం ఒక చిన్న గ్రామం. ఎక్కువగా జాలరులే నివశించిన చిన్న ఊరు. 1767వ సంవత్సరంలో అప్పటి నయామ్ రాజధాని అయుత్‌తాయా బర్మా వారి అధీనమైంది.

కలే ప్రేరణ

ఆ దశలో థాయ్ మిలిటరీ కమాండర్ అయిన టాక్సిన్ అనే అధికారికి ఓ విచిత్రమైన కల వచ్చిందట. ఆ కల వీరావేశం కలిగించగా టాక్సిన్ ఆ ఊపులోనే వెళ్లి బర్మా వారిని థాయ్ గడ్డమీద నుండి తరిమేశాడు. అంతేకాక రాజధానిని థాన్‌బరీకి మార్చి తానే దైవాంశసంభూతుడైన చక్రవర్తిగా ప్రకటించుకుని రాజ్యపాలన చేయసాగాడు. ఈ సంగతిని నమ్మని టాక్సిన్ అనుచరుడొకరు అతన్ని హత్యచేశాడు. ఈ తర్వాత ఫ్రాయా చక్రి సింహాసనాన్ని అధిరోహించి రాజ్య పాలన చేయసాగాడు. చక్రి వంశస్థులకు మూల పురుషుడు ఈ రాజే. ఈ నాటికీ చక్రి వంశస్థులే థాయ్‌లాండ్‌ను పరిపాలిస్తున్నారు. ఫ్రాయచక్రి తర్వాత తర్వాత ఒకటో రామరాజుగా ప్రసిద్ధుడయ్యాడు. ఒకటో రామరాజు థాయ్‌లాండ్‌కు రాజధాని బ్యాంకాక్ అంటూ ప్రకటించాడు. దాంతో బ్యాంకాక్ దశ తిరిగిపోయింది. ఒకప్పుడు కొద్దిపాటి జనంతో కునుకుతూ వుండే ఈ గ్రామం అనతి కాలంలోనే పెద్ద పట్టణమైపోయింది. పెద్ద పెద్ద భవంతులతో, అంగళ్లతో విశాలమైన వీధులతో అపూర్వమైన శోభను సంతరించుకుంది.

రామరాజుగారే రత్నఖచిత బుద్ధవిగ్రహాన్ని లావోస్ నుంచి పట్టుకొచ్చాడు. నగర మధ్యలో ఈ అపురూప విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేశాడు.

ఈనాడు బ్యాంకాక్‌కు రోజూ వేలాదిమంది ప్రజలు పొరుగూళ్లనుండి, పొరుగు దేశాల నుండి కూడా వచ్చిపోతూ వుంటారు. రైళ్లు, కార్లు, విమానాలు ఆఖరికి నౌకలలో కూడా వచ్చి బ్యాంకాక్ గడ్డమీద పాదం మోపుతుంటారు. ఒకసారి బ్యాంకాక్‌లో అడుగుపెట్టినవారిని ఈ నగరం ఇట్టే ఆకర్షిస్తుంది. ఈ ఊళ్లోనే స్థిరపడిపోదామా అన్న ఆలోచనను కూడా కలిగిస్తుంది. ఇటువంటి ఆలోచనలతోటే జపాన్, హాంగ్‌కాంగ్, సింగపూర్ వంటి దేశాల నుండి వచ్చిన అనేక మంది బ్యాంకాక్‌లో స్థిరనివాసాలు ఏర్పరుచుకుని అక్కడి జనాభాను ఇతోధికంగా పెంచేస్తున్నారు.

విచిత్ర నగరం

బ్యాంకాక్ చాలా చిత్రమైన నగరం. ఎంతో అందంగా తీరుగా కనిపిస్తుంది. అంతే గజిబిజిగాను, అయోమయంగాను కూడా తోస్తుంది. పాశ్చాత్య నాగరికతా ప్రభావం ఒకవైపు కనిపిస్తూ వుంటుంది. మరోవైపు సాంప్రదాయ సిద్ధమైన బౌద్ధమత విశ్వాసాలను ప్రతిబింబించే వాతావరణం వెల్లివిరుస్తూ వుంటుంది. ఈనాడు ప్రతి పదిమంది థాయ్ ప్రజల్లో ఒకరు బ్యాంకాక్‌లో నివసిస్తున్నారు. థాయ్‌లాండ్‌లో వున్న వాహనాలలో 90 శాతం బ్యాంకాక్ వీధుల్లోనే పరుగులు తీస్తూ వుంటాయి. లక్షలాది కార్లు, బస్సులు, ట్రక్కులు, మోటారు సైకిళ్లు చేసే రణగొణధ్వనుల వల్ల బ్యాంకాక్ పౌరులకు కోరకుండానే బధిరత్వం సంక్రమిస్తోందట.

అసలు పూర్వపు బ్యాంకాక్‌ను చుడుతూ ఛావో ఫ్యానది ప్రవహిస్తూ వుంటుంది. ఈ నదీ జల పరిష్వంగంలో మామిడికాయ ఆకారంలో మిగిలిన భూభాగమే వెనకటి బ్యాంకాక్ నగరం. దరిమిలా ఈ ఊరు నదికి ఇవతలవైపు కూడా తన పరిధిని పెంచుకుని ఈనాటి సువిశాలమైన బ్యాంకాక్‌గా రూపుదిద్దుకుంది.

కోరికలు తీర్చే స్థంభం

బుద్ధదేవుని దేవళానికి వెళ్లకమేందే మరో చిన్న మందిరం కనిపిస్తుంది. ఈ మందిరంలోనే ఓ రాతి స్థంభం (లాక్ మువాంగ్) వుంది. దీన్ని కూడా ఒకటో రామరాజు గారే స్థాపించాడు. దీన్ని కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తులు నమ్ముతారు. సంగీతం, నృత్యం వగైరా లలితకళలను అభ్యసించినవారు తమ తొలి ప్రదర్శనను ఈ మందిరంలోనే నిర్వహిస్తుంటారు. బ్యాంకాక్‌ను సందర్శించేవారు ముందుగా ఈ మందిరాన్నే దర్శించడం అలవాటు. తమ బ్యాంకాక్ పర్యటన సజావుగా సాగాలని కోరుకుంటూ లాక్‌మువాంగ్‌ను దర్శించి పువ్వులతో పూజలు చేస్తుంటారు. బ్యాంకాక్‌లో ముఖ్యంగా చూడదగ్గది వాట్‌ఫ్రాక్యుయె దేవాలయం. ఈ ఆలయంలోనే రత్నఖచిత బుద్ధవిగ్రహం వుంది. రాజమందిరమైన గ్రాండ్‌ప్యాలెస్‌కు దగ్గరగానే ఈ దేవాలయం వుంది. ఏ శుభసందర్భంలోనైనా థాయ్‌లాండ్ రాజులు ముందుగా ఈ బుద్ధదేవుని అర్చించే మరీ కార్యోన్ముఖులు కావడం అనాదిగా వస్తున్న ఆచారమే. ఈ ఆలయ ప్రాంగణంలో అనేక చిన్న చిన్న మందిరాలున్నాయి. దేవాలయ ప్రహరీ గోడ యావత్తూ సుందరమైన చిత్రాలతో శోభిల్లుతూ వుంటుంది. "రామ్‌కిన్" అని థాయ్‌లాండ్ వాసులు చెప్పుకునే రామయణ కథ తాలూకు చిత్రాలు ఆ గోడలపై చిత్రించి వున్నాయి. థాయ్‌లాండ్ రామాయణం థాయ్ ప్రజలు ఎంతో మక్కువ చూపే ఇతిహాసం.

బ్యాంకాక్‌లోకెల్లా అతిపురాతనమైన దేవాలయం పేరు వాట్‌పో. ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో విస్తరించుకునివున్న ఈ సువిశాలమైన



దేవాలయాన్ని రెండు భాగాలుగా విభజించారు. ఒక భాగంలో మతపరమైన మందిరాలు బారులు తీరి వుండగా రెండో భాగంలో బౌద్ధసన్యాసుల నివాస మందిరాలు వుంటాయి. రెండు భాగాలను వేరు చేస్తూ జెటోపిన్‌రోడ్ అనే చిన్న సందు వుంది. వాట్‌పో ఆలయానికి 16 గేట్లున్నాయి. అయితే సందర్శకులను రెండు గేట్లలో నుంచి మాత్రమే వెళ్లడానికి అనుమతిస్తారు. వాట్‌పో ఆలయంలో అనేక స్థూపాలు చూడచచ్చని ఎన్నో ప్రతిమలు వున్నాయి. ఈ దేవాలయాన్ని సందర్శించడం ఒక విధంగా ఒక విద్యాలయాన్ని దర్శించడం గానే థాయ్‌లాండ్ ప్రజలు భావిస్తూ వుంటారు. ఈ ఆలయాన్ని దర్శించి అక్కడి విశేషాలను ఆకళింపు చేసుకోవడం ద్వారా ఎంతో విజ్ఞానం వంటపడుతుందని అక్కడి వారు భావిస్తారు. అందుకే ప్రజలు ఈ ఆలయాన్ని "థాయ్‌లాండ్ తొలి విశ్వవిద్యాలయం" గా చెప్పుకుంటూ ఉంటారు.

రాజప్రాసాదం

బాంకాక్ వెళ్లినవాళ్లు రాజ ప్రాసాదం చూడకుండా ఎలాగూ రారు. రాజసౌధం, గ్రాండ్ ప్యాలెస్‌ను చూడడానికి సందర్శకులను అనుమతిస్తారు. అయితే రాజభవనం చూడాలనుకున్నా యాత్రికులు నిర్ణీతమైన దుస్తులు ధరించాలి. ఈ భవన సముదాయంలో రాజుగారు ఉండే సౌధాన్ని చక్రిమహాప్రసాద్ అంటారు. చక్రిమహాప్రసాద్‌లోని రెండు రిసెప్షన్ గదులను మాత్రమే సందర్శకులను చూడనిస్తారు. అక్కడికి అదే మహాభ్యాగమని చెప్పవచ్చు. ఈ గదులలో వున్న చిత్రమైన శిల్పాలు, అపూర్వమైన వర్ణచిత్రాలు, గోడలకు వేలాడుతున్న అద్భుతమైన ఆయుధాలు వగైరా చారిత్రక ప్రాధాన్యత గల ఎన్నో కళా ఖండాలు సందర్శకులను ఎంతగానో అలరిస్తాయి. చక్రి మహాప్రసాద్ ఎడమవైపున వున్న ద్వారాం గుండా వెళ్తే అంతఃపురం వస్తుంది. థాయ్ రాణులు నివాసం అది. రాణివాసాన్ని చూడడానికి సందర్శకులను అనుమతించరు.

గ్రాండ్‌ప్యాలెస్‌లో చక్రి రాజ వంశస్తులు సేకరించిన ఆయుధాలను, ముద్రించిన వివిధ నాణేలను ప్రదర్శించే ప్రదర్శన శాలలు వున్నాయి. ఎక్కడనుండో సేకరించిన అపూర్వమైన శిల్పాలు, సౌధ సముదాయ ఆవరణలో విస్తరించుకొని వున్న తోటలు సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.

లలిత కళలను నేర్పే శిలావకారన్ యూనివర్శిటీ, ఆ పక్కనే వున్న నేషనల్ లైబ్రరీ, ఆర్కియలాజికల్ మ్యూజియం వగైరాలన్నీ యాత్రికులు తప్పనిసరిగా చూడదగ్గవే. రకరకాల జంతువులతో నిండివున్న డ్యూసిట్ జూ కూడా ఒక ప్రత్యేకమైన ఆకర్షణే. ఈ జూలో జంతువులే కాక చిత్రవిచిత్రమైన పక్షులు, మొసళ్ల వంటి జల చరాలు కూడా వున్నాయి.

స్వర్ణనౌక

ఈ సంవత్సరం బ్యాంకాక్ వెళ్లేవారు అనుకోకుండా ఎదురయ్యే కనులకు విందు కలిగించే ఎన్నో ఉత్సవాలను చూడవచ్చు. థాయ్‌లాండ్ రాజు భూమిబాల్, అతుల్యా తేజ్ షష్టిపూర్తి సందర్భంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండీ థాయ్‌లాండ్ ప్రజలు అమిత ఉత్సాహంగా ఉత్సవాలను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా థాయ్‌ప్రజల సౌకర్యార్థం 60 కొత్త ప్రాజెక్టులను నిర్మించ తలపెట్టినట్లు థాయ్‌రాజు ప్రకటించారు.

ఈ ఉత్సవాల సందర్భంగా అడుగున పడిపోయిన ఒక పురాతన సాంప్రదాయన్ని రాజు పునరుద్ధరించారు. రాజుగారు రాజనౌకలో చావోఫార్యా నదిలో ప్రయాణం చేసి సూర్య దేవాలయంలో వున్న బౌద్ధ సన్యాసులను కాషాయ వస్త్రాలతోనూ, ఆహార పదార్థాలతోనూ సత్కరించాడు. ఇందుకోసం గాను నదిలో ఎన్నో నౌకలను సిద్ధ పరిచారు. రెండున్నర మైళ్ల పొడవునా అలంకృత నౌకలు బారులు తీరాయి. మధ్యలో రాజుగారి కోసం ప్రత్యేకంగా స్వర్ణ నౌకను సిద్ధపరిచారు. ఈ నౌకలో చిత్రవిచిత్రంగా అలంకరించుకున్న 50 మంది నావికులు తెడ్లు వేయడానికి సిద్ధంగా కూర్చున్నారు. స్వర్ణ నౌకలోకి రాజుగారు అడుగు పెట్టారు. మిగతా నావలలో ఇతర ప్రముఖులు కూర్చున్నారు. సుమధుర సంగీత ధ్వనుల మధ్య, కమ్మని థాయ్‌లాండ్ జానపద గీతాల నేపథ్యంలో నౌకలు కదిలి సూర్య దేవాలయాలనికి వెళ్లాయి. రాజు బౌద్ధ సన్యాసులకు కానుకలు సమర్పించుకుని వచ్చాడు. కన్నుల పండుగగా కదిలిన ఈ ఊరేగింపును లక్షలాది ప్రజలు కనువిందుగా తిలకించారు. రాజుగారి అసలు షష్టిపూర్తి ఉత్సవం డిసెంబర్ 5 తారీఖున జరుగుతుంది. ఆరోజున బ్యాంకాక్‌లోనూ సందడికి అంతే వుండదు. ఆ రోజు బ్యాంకాక్‌లో ఉండడం తటస్థించిన విదేశీయాత్రికుల కళ్లు చరితార్థమౌతాయని చెప్పుకోవచ్చు.

ఇన్ని విశేషాలు గల సుందరతీరమైన బాంకాక్ నగరాన్ని సందర్శించినవారు, నగర సౌందర్యానికి ముగ్ధులవడమే కాక "వెళ్లి రావోయి ఒక సారి బ్యాంకాక్" అంటూ మిత్రులకు సిఫార్సు చేయకుండా వుండలేరు.

★

అట్టమీది కథ

కులం కాటు ఖాప్ వేటు

-కె.అంజన

కులదీప్, మోనిక

ప్రేమించి పెళ్లి చేసుకోవడమే వారు చేసిన ఒకే ఒక్క నేరం. మనసుకు నచ్చిన వారిని జీవిత భాగస్వామిగా ఆహ్వానించాలనుకోవడమే వారి తప్పిదం. అందుకు కుల పెద్దల కళ్లు ఎర్రబారతాయి. చేతులు మీసాలు మెలేస్తాయి. దవడలు బిగుసుకుంటాయి. నోళ్లు మరణశిక్ష విధిస్తాయి. మన దేశంలో 'గౌరవ హత్య'ల వ్యవహారం తీరు ఇదీ. కులాంతరమనో, మతాంతరమనో, సగోత్రమనో, ప్రేమ పెళ్ళిళ్లనో... కారణమేదైనా ఇంటి పరువు ప్రతిష్ఠలు మంటగలిపారంటూ ఆ జంటలను ఏకంగా ఈ లోకం నుంచే సాగనంపుతున్నారు. పరువు పేర పేగు బంధాలను సైతం నిర్దాక్షిణ్యంగా గండ్రగొడ్డళ్లతో తెంచివేస్తున్నారు. అయినా ఓట్లేసి నెత్తిన పెట్టుకున్న నేతల్లో కదలిక కానరాదు. పైగా 'ఓటు బ్యాంకు' కోసం కుల పెద్దలకు వత్తాసు పలుకుతున్నారు. పసిమొగ్గలను నిర్దాక్షిణ్యంగా నులిమేయడాన్ని చూడలేక దేశ అత్యున్నత న్యాయస్థానమే కలుగచేసుకోవాల్సి రావడమే సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. అతి త్వరలో జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో ఈ సమస్యపై చర్చ జరగనుంది. గౌరవం పేరిట సాగుతున్న కిరాతక హత్యలకు వెనువెంటనే అడ్డుకట్ట వేయడానికి అవసరమైన సమగ్ర చట్టం కోసం పోరు జరగనుంది. ఈ సందర్భంగా ఈవారం అట్టమీది కథ.

మనోజ్, బాబ్లీ

హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్... గౌరవహత్యలకు పేరుగాంచిన రాష్ట్రాలు. ఇక్కడ మనకులాగే రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక ప్రభుత్వాలు వుంటాయి. కానీ 'ఖాప్ పంచాయితీ'లదే పెత్తనమంతా. ఇవి ప్రభుత్వానికి సమాంతరంగా పాలన సాగిస్తుంటాయి. ఇవి గీచిందే గీటు. చెప్పిందే మాట. ఈ గీతలను దాటిన వారికి వేసే శిక్షేంటో అందరికీ తెల్సిందే. అదే మరణశిక్ష. దీనికి తిరుగుండదు. వీరి అరాచకాలకు, దారుణాలకు అంతుండదు. కుల గౌరవానికి, స్త్రీ శీలానికి లంకె పెడతారు. కులం కట్టుబాట్లను ఖాతరు చేయకుండా ఎవరైనా స్వతంత్ర వైఖరి ప్రదర్శిస్తే మొత్తం సముదాయాన్నే అవమానించినట్టు. ఇలా లక్ష్మణరేఖ దాటిన మహిళకు.. సదరు పురుషుడికి చావు ముహూర్తం పెడతారు. ఎక్కడ తల దాచుకున్నా... వెతికి వేటాడి బహిరంగంగానే చంపేస్తారు. చావు బాజా మోగించేస్తారు. ఒకవేళ వీరు అందుబాటులో లేకపోతే...వారి కుటుంబీకులను హింసిస్తారు. ఆ కుటుంబాల్లోని మహిళనో, బాలికనో వివస్త్రను చేసి గ్రామ నడివీధుల్లో తిప్పుతారు. అదే ఉన్నత కులానికి చెందిన యువతి నిమ్న కులానికి చెందిన యువకుడిని వివాహమాడితే... అతని తరపు వారికి మూడిందే. ఆ కుటుంబానికి చెందిన మహిళపై ప్రతీకార అత్యాచారానికి పాల్పడతారు. అంతేనా! వరుడి తల్లి ముక్కును నరికేయడం, తక్కువ కులానికి చెందిన యువకుడి కుటుంబం చేత బలవంతంగా మలం తినిపించడం, సామాజిక బహిష్కరణ, పల్లె నుంచి వెళ్లగొట్టడం వంటి ఇతర నేరాలకూ పాల్పడుతున్నారు. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారికి మద్దతుగా నిలిచిన వారినీ శిక్షిస్తున్నారు.

ఇవన్నీ చదువుతుంటే ...ఎవరీ ఖాప్ పెద్దలు? వీరికింత అధికారం ఎక్కడిది? పోలీసులు, న్యాయస్థానాలు ఏమీ చేయవా? అమాయకుల ప్రాణాలు హరిస్తున్నవారికి ఎటువంటి శిక్షలు పడవా? మనంగాని మధ్యయుగాలనాటికి వెళ్లిపోయామా? అన్న అనుమానం తప్పక వస్తుంది.

ఖాప్ పంచాయతీల కథ-వ్యధ

ఉత్తర భారతదేశంలో ఖాప్ పంచాయతీల పెత్తనం నేటిది కాదు. రుగ్వేద కాలం నుంచే వుంది. ప్రస్తుతం ఇక్కడి గ్రామాల్లో కుల పంచాయతీలదే రాజ్యం. ఒకే కులానికి చెందినవారు నివసించే 84 గ్రామాల బృందాన్ని 'ఖాప్' అంటారు. ప్రాచీన జాట్‌లు ఐదుగురు పెద్దలతో గ్రామ పరిపాలన కోసం పంచాయతీలు ఏర్పాటు చేశారు. పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఇవి నేటికీ కొనసాగుతున్నాయి. సాధారణంగా గ్రామంలో పెద్ద సంఖ్యలో వున్న కులానికి చెందినవారే ఖాప్ పంచాయతీ పెద్దగా వుంటారు. గ్రామాల్లో సమస్యలు, తగాదాలు వచ్చినపుడు పంచాయతీలు సమావేశమౌతాయి. ఉన్నత కులస్థులు, నిమ్న కులస్థులు,



యోగేష్ కుమార్

బనాజ్

ఒక మతం వారు వేరొక మతం వారు, సగోత్రికులు వివాహం చేసుకోవడం వారి దృష్టిలో నేరం. ఘోరం. తమ మాటను పెడచెవిన పెట్టినవారికి పంచాయతీ పెట్టి మరీ మరణదండన విధిస్తారు. వీలైనంత మేరకు గ్రామంలోని వారంతా ఈ సమావేశాలకు హాజరౌతారు. ఖాప్ పెద్దలు ఒకసారి నిర్ణయం తీసుకుంటే అది చండశాసనమే.

మనోజ్‌బాబ్లీ నుంచి మోనిక వరకు

హర్యానాకు చెందిన మనోజ్, బబ్లీ ప్రేమించుకున్నారు. వీరి వివాహానికి బాబ్లీ కుటుంబం ససేమిరా కుదరదంది. కారణం ఇరువురూ ఒకే గోత్రానికి చెందినవారని... పెళ్లి చేసుకోకూడదని కుటుంబసభ్యులు నిర్ణయించారు. ఆ మాటలు పట్టించుకోని మనోజ్‌బాబ్లీ పెళ్లి చేసుకున్నారు. ఇది నచ్చని ఖాప్ పెద్దలకు కోపం వచ్చింది. పెళ్లిని రద్దు చేసుకోమని హుకుం జారీ చేశారు. పైగా మనోజ్ కుటుంబీకులు వీరితో మాట్లాడడం కూడా మానేశారు. మనస్తాపానికి గురైన మనోజ్‌బాబ్లీ పొరుగు గ్రామం వెళ్లిపోయారు. కుల పెద్దల నుంచి తమకు ఎక్కడ ప్రాణహాని వుంటుందోనని మనోజ్ కోర్టును ఆశ్రయించాడు. న్యాయమూర్తి వీరికి రక్షణ కల్పించమని పోలీసులను ఆదేశించారు. ఆ తర్వాత వారం రోజులకే కుల పెద్దల చేతుల్లో ఇరువురూ హతులయ్యారు. ఇక ఢిల్లీకి చెందిన మోనిక, కులదీప్ జీవితాలు కూడా ఇదే విధంగా విషాదాంతమయ్యాయి. వేర్వేరు కులాలకు చెందినవారు కావడంతో మోనిక తల్లిదండ్రులకు ఆ పెళ్లి ఇష్టం లేదు. కుల పెద్దల రంగప్రవేశంతో వీరికి భూమిమీద నూకలు చెల్లిపోయాయి. ఇలాంటి గౌరవ హత్యలకు లెక్కే లేదు.

రక్షణ కోరుతూ ...

ఖాప్ పరిధిలో ...ప్రేమవివాహాలు చేసుకున్న వందలాది జంటలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కోర్టు గుమ్మం తొక్కుతున్నాయి. కర్కశ ఖాప్ పెద్దల నుంచి తమను కాపాడమని న్యాయస్థానాలను వేడుకొంటున్నాయి. ఒక్క పంజాబ్ హర్యానా హైకోర్టుకే రోజుకి 50 దరఖాస్తులు అందుతున్నాయి. గత ఐదేళ్లలో ఇది మరింతగా పెరిగింది. వేలాది దరఖాస్తులు న్యాయస్థానాల్లో, పోలీస్‌స్టేషన్లలో దుమ్ముకొట్టుకుపోయి పడున్నాయి. అది గమనించిన రాష్ట్ర ఉన్నతన్యాయస్థానం సదరు కేసులను త్వరితగతిన పరిష్కరించమని జిల్లా న్యాయమూర్తులను ఆదేశించింది. సుప్రీంకోర్టు కూడా కలగచేసుకొని కేంద్రంతోపాటు ఆరు రాష్ట్రాలను గౌరవహత్యలను తక్షణమే నివారించాలని ఆదేశించింది. ఈ మేరకు వాటికి నోటీసులు కూడా జారీచేసింది.

అదృశ్య జంటలు

కులం విధించిన లక్ష్మణరేఖను ఎవరైనా దాటారో! స్వతంత్ర వైఖరి ప్రదర్శించారో!! అంతే సంగతులు!!! వారికి ఈ భూమిమీద నూకలు చెల్లినట్టే. ఈ భూమండలంలో ఎక్కడ ఏమూల దాక్కున్నా వెతికి వేటాడి లేలేత పీకలు నులిమేస్తారు. వారి స్వప్న సౌధాలు కూల్చేస్తారు. ఇలా ఖాప్ పెద్దల కరాళనృత్యానికి బలైపోయిన యువతీయువకులు అదృశ్య జంటల జాబితాలో చేరిపోతారు. వీరికి సంబంధించి పోలీస్‌స్టేషన్లలో ఎలాంటి కేసులు నమోదుకావు. పైగా వారి రికార్డుల్లో వారు అదృశ్యమైనట్టు వుంటుంది. నవంబర్ 2009 నుంచి మే 2010 వరకు 686 మంది కనిపించకుండా పోయినట్టు హర్యానా పోలీస్ రికార్డుల్లో వుంది. మరి ఈ రికార్డులకెక్కే అదృష్టానికి కూడా నోచుకోని అదృశ్య జంటలెన్నో!

పోలీసులూ పెద్దల పక్షమే!

సాధారణంగా రక్షణ కల్పించమని పోలీస్‌స్టేషన్లకు వెళ్తుంటాం. అలాగే ప్రేమ పక్షులు పోలీస్‌స్టేషన్లకెళ్లి ఖాకీల సమక్షంలో, వారి మద్దతుతో ఓ ఇంటివారవడం చూస్తుంటాం. కానీ ఉత్తరాది రాష్ట్రాలలో దీనికి భిన్నమైన వాతావరణం కన్పిస్తుంది. కులపెద్దల నుంచి తమను కాపాడమని కోరిన ప్రేమజంటలకు నిరాశనే మిగులుస్తున్నారు. వారిని కాపాడాల్సిన పోలీసులే కాటేస్తున్నారు. ఖాప్ పెద్దలకు కొమ్ము కాసే పోలీసులు శరణుజొచ్చిన జంటలను తీసుకెళ్లి వారికి అప్పచెప్పిన సంఘటనలు ఎన్నో. ఇల్లు విడిచి వెళ్లిన

దేశమంతటా ...
ఇదే తంతు!

పరువు, ప్రతిష్ట, గౌరవం పేరిట సాగుతున్న హత్యలకు సంబంధించి ఈ సగోత్రం వ్యవహారం చాలా చిన్నది. దీనికంటే కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న వారిని కడతేర్చడమే ఎక్కువగా వుంది. హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లతో సహా దేశమంతా ఇదే తంతు నడుస్తోందని జాతీయ మహిళా కమిషన్ చేయించిన అధ్యయనంలో బయల్పడింది. పరువు హత్యల్లో సగోత్రం కేసులు 3శాతం మాత్రమే. కాగా... కులాంతర వివాహాలు 72 శాతం, మతాంతర వివాహాలు 1శాతం వుంటున్నాయి. ముఖ్యంగా ఆడపిల్ల తనకు తానుగా ఇష్టమైన భాగస్వామిని ఎంచుకోవడాన్ని చాలా కుటుంబాలు సహించలేకపోతున్నాయని అధ్యయనంలో తేలింది. తనకిష్టమైన వాడిని పెళ్లి చేసుకొని వెళ్లిపోయిన ఆడపిల్ల... ఆ తర్వాత తండ్రి ఆస్తిలో వాటాల కోసం తిరిగొచ్చి పేచీలు పెడుతుందన్న భయాలూ ఇందుకు కారణంగా వున్నాయి.

ఆంధ్రాలోనూ పరువు హత్యలు వున్నాయా? అనిపించొచ్చు. బయటకు వచ్చేవి వేళ్లమీద లెక్కపెట్టగలిగినన్న సంఘటనలు మాత్రమే. మచ్చుకు ఒక్క విషాదగాథ. నిజామాబాద్ జిల్లా ... కృష్ణాజీ వాడి గ్రామానికి చెందిన సుంకర శ్రీనివాస్, స్వప్నా రెడ్డి పెళ్లి చేసుకొని హైదరాబాద్ చేరారు. శ్రీనివాస్ షెడ్యూల్డు కులానికి చెందినవాడు కావడంతో వీరిరువురి వివాహాన్ని అమ్మాయి కుటుంబం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ విషయాలపై చర్చించేందుకు వారిరువురిని స్వగ్రామం పిలిచిన స్వప్న కుటుంబీకులు శ్రీనివాస్‌ను దారుణంగా కొట్టారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన స్వప్నకూ దెబ్బలు తప్పలేదు. తర్వాత గ్రామస్థులు వారిద్దరినీ స్తంభానికి కట్టేసి రాళ్లు విసరడంతో చివరకు ఇద్దరూ మరణించారు.





విదేశాల్లోనూ వదలని 'పరువు...'

గౌరవ హత్యలు మన దేశంలోనే కాదు. బంగ్లాదేశ్, బ్రిటన్, బ్రెజిల్, ఈక్వెడార్, ఈజిప్ట్, ఇజ్రాయిల్, పాకిస్తాన్, జోర్డాన్, స్వీడన్, టర్కీ, ఉగాండా వంటి దేశాల్లోనూ జరుగుతున్నాయి. ఇక్కడ ఈ దారుణానికి పాల్పడేవారి దృష్టిలో మహిళ ఒక వస్తువు లాంటిది. సొంత అభిప్రాయాలు, ఆశలు, కోరికలు ఏమీ వుండవు. పెద్దలు ఎవరిని చెప్తే వారినే పెళ్లాడాలి. ప్రేమ వ్యవహారాలు-వివాహాలు చెల్లవు. పెద్దలు కట్టబెట్టిన వ్యక్తి ఎలాంటివాడైనా, ఏం చేసినా విడాకులు అడగకూడదు. కుక్కిన పేనులా పడుండాలి. సరిగ్గా అన్నం వడ్డించలేదన్న చిరు కారణంతోనో, పరాయి మగాడిని కన్నెత్తి చూశారన్న సాకుతోనో కూడా గౌరవహత్యకు పాల్పడవచ్చు. లండన్‌లో కూడా ఇటీవల ఈ హత్యలు పెరిగిపోయాయి. కుటుంబ పరువును మంటగలుపుతున్నారన్న పేరుతో కన్నబిడ్డలనే హతమార్చుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. బనాజ్ మహ్మద్ తన మాట కాదని ఓ యువకుణ్ణి ప్రేమించిందన్న కక్షతో కన్న తండ్రే ఆమెను హతమార్చి ఓసూట్‌కేసులో పెట్టి ఇంటికి దూరంగా పాతి పెట్టాడు. మరో తండ్రి ... తన కుమార్తె ఓ క్రిస్టియన్‌ను ప్రేమించిన విషయం తెలిసి కర్కశంగా ఆమె పీక నులిమేశాడు. జాతి కలుషితం అయిపోతుందన్న పేరుతో ఈ తరహా హత్యలకు పాల్పడుతున్నారు. బయటకు రాని ఇలాంటి సంఘటనలు ఎన్నో.

యువతీయువకులకు సంబంధించిన కేసులలో కూడా పోలీసులు తరచూ పక్షపాత వైఖరితోనే వ్యవహరిస్తున్నారు. కుటుంబసభ్యుల అభిప్రాయం మేరకు అపహరణ ఆరోపణలపై కేసులు నమోదు చేస్తున్నారు. నవ దంపతులను వెతికి పెట్టుకొని వారివారి తలిదండ్రులకు అప్పచెపుతున్నారు. ప్రేమ వివాహాలను నిరోధించటానికీ లేదా చెడగొట్టటానికీ రకరకాల ప్రయత్నాలు జరుగుతున్నాయి. పెళ్లి చేసుకున్న యువకునిపై మానభంగం కేసును మోపుతున్నారు. గౌరవ హత్యలకు వ్యతిరేకంగా తీసుకున్న చర్యల గురించి తెలుపవలసిందిగా కేంద్రానికీ, వివిధ రాష్ట్రాలకూ సుప్రీం కోర్టు లేఖలు రాసినపుడు పోలీసులు తామిచ్చిన సమాధానంలో వాస్తవాలను మరుగు పరచటానికే ప్రయత్నించారు. నూతన దంపతులు రక్షణ కోరేటట్లయితే అందుకు అనుసరించ వలసిన విధానం కూడా చాలా క్లిష్టంగా ఉంది. డిసిపీ స్థాయి అధికారి మాత్రమే వారి కోర్కెను పరిశీలించి రక్షణకు ఆదేశించగలడు. సాధారణ పౌరులకు ఈ పద్ధతిలో రక్షణను పొందటం అసాధ్యం. అలాకాని పక్షంలో దంపతులు కోర్టును ఆశ్రయించాల్సి ఉంటుంది. రక్షణ ఇవ్వవలసిందిగా పోలీసులను ఆదేశించే అధికారం కోర్టుకు ఉంది. అయితే ఇలాంటి రక్షణ లభించిన సందర్భాలు అరుదుగా మాత్రమే కన్పిస్తాయి. పంజాబు-హర్యానా హైకోర్టు రక్షణలో ఉండగానే తరన్‌తరన్‌లో గుర్లీన్‌తోపాటు ఆమె అత్తగారినీ దుండగులు ముక్కలుముక్కలుగా నరికి చంపారు. కులదీప్, మోనికాలు కూడా పోలీసు రక్షణను కోరారు. కాని దానివల్ల ఎలాంటి ప్రయోజనమూ జరగలేదు. రక్షించాల్సిన పోలీసులే ఇలా వుంటే ఎలా?

సమగ్ర శాసనం అవశ్యం

పరస్పర అంగీకారం ఉన్న వయోజనులు వివాహమాడటానికి 1954 నాటి ప్రత్యేక వివాహ చట్టం వీలు కల్పిస్తుంది. కాని ఈ చట్టంలోని అంశాలు స్వీయ నిర్ణయ వివాహాలను తిరస్కరించేవిగా ఉన్నాయి. వివాహానికి దరఖాస్తు చేసుకున్న వారు కనీసం ఒక నెల రోజులపాటు వేచి ఉండాలి. పైగా జన్మదిన ధ్రువపత్రం, శాశ్వత నివాస ధ్రువపత్రం, రేషన్ కార్డు వగైరాలు కావాలి. ఇవన్నీ ఇచ్చిన తరువాత మాత్రమే యువతీయువకుల తలిదండ్రులకు అధికారులు నోటీసులు పంపుతారు. కుటుంబ సభ్యుల అనుమతి లేకుంటే ఈ చట్టం కింద వివాహం చేసుకోవటం అసాధ్యం. కనుక ప్రేమ వివాహ పద్ధతిని సులభతరం చేయాలి. ఇందుకుగాను సమగ్రమైన శాసనాన్ని తీసుకు రావాలి. కానీ కులాంతరం, మతాంతరం వంటి పెద్దలకు ఇష్టంలేని పెళ్లిళ్లలో ఈ 30 రోజుల్లో విషయం బయటకు పొక్కి.. ఇరు వర్గాలూ వారిని వేధించడం, కొన్నిసార్లు చంపెయ్యడం కూడా జరుగుతోంది. 30 రోజుల గడువు నిబంధనను తొలగించాలి. పైగా భారతీయ సాక్ష్యాధార చట్టం ప్రకారం నేరారోపణ చేసేవారే దాన్ని నిరూపించే సాక్ష్యాధారాలు సమర్పించాల్సి వుంది. కానీ ఇకనుంచి పరువు హత్యల్లో...హత్యా నేరారోపణలు ఎదుర్కొంటున్న వారే తమ అమాయకత్వాన్ని నిరూపించుకునేలా చేయాలి. పరువు ప్రతిష్ఠల పరిరక్షణ పేర సాగుతున్న ఈ మారణకాండను కూడా హత్యానేరం కిందకే వచ్చేలా భారత శిక్షాస్మృతిని సవరించాలి. ఎందుకంటే ప్రస్తుత చట్ట ప్రకారం ప్రత్యక్షంగా ఆ మారణకాండకు పాల్పడిన వారిని మాత్రమే హత్యానేరం కింద విచారించే వీలుంది. ఇక్కడ చేరి హత్యను ప్రేరేపించి, ప్రోత్సహించి, దానికి ప్రోద్బలంగా నిలిచే కుల పంచాయితీ సభ్యులంతా కూడా కేవలం హ్యతకు కుట్ర జరిపిన వారి కిందే లెక్కకొస్తున్నారు. ఈ నేరానికి గాను వారికి గరిష్ఠంగా ఐదేళ్ల జైలు నుంచి యావజ్జీవ ఖైదు మాత్రమే పడుతుంది. అక్కడ చేరిన కుల పంచాయతీ సభ్యులందరినీ కూడా



గుడ్డిలో మెల్ల...

మనోజ్, బాబ్లీల హత్యకు సంబంధించి కర్నల్ కోర్టు ఇచ్చిన తీర్పు మాత్రం చారిత్రాత్మకమైనది. ఇంత నిర్వేదంలోనూ ఒక చిన్ని వెలుగు రేఖవంటిది. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అమాయకులను పొట్టన పెట్టుకున్న కుల పెద్దలకు తగిన శిక్షే వేసింది. ఈ కేసులో దోషులుగా తేలిన ఏడుగురిలో ఐదుగురికి మరణ శిక్ష విధించింది. గ్రామ పంచాయతీ పెద్దకు జీవితఖైదును, సహకరించిన డ్రైవర్‌కు ఏడేళ్ల శిక్షను విధించింది. బాధిత కుటుంబానికి లక్ష రూపాయలను అందించాలని ఆదేశించింది. ఇలా ప్రతి గౌరవహత్య కేసును త్వరిత గతిన పరిష్కరించి నేరస్థులను శిక్షిస్తే అమాయకులు బలికారుకదా.

ఏకంగా హత్యానేరం కిందే విచారించే అవకాశం వుండేలా చట్టాన్ని సవరించాలి. దీనికిందైతే మరణశిక్ష కూడా పడొచ్చు. చట్టాన్ని ఇలా కఠినతరం చేయడం ద్వారా పెద్దలెవరూ కుల పంచాయితీల్లో పాల్గొనేందుకు ముందుకు రాకుండా కట్టడి చేయొచ్చు.

కూలంకష విచారణ

కుటుంబ గౌరవం పేరిట సాగుతున్న కులదురంహంకార హత్యలపై కూలంకష విచారణే కరువైంది. ఇంక దోషులపై తగు చర్యలు చేపట్టేదెక్కడ? అందుకే న్యాయస్థానాలలో పోలీసులు ప్రవేశపెట్టే ఛార్జిషీట్లు బలహీనంగా ఉండగూడదు. అలా ఉన్నట్లయితే దోషులు తేలిగ్గా తప్పించుకుంటారు. ఉద్దేశపూర్వకంగా సాగించిన ఈ ఆటవిక హత్యలకు కారణమైన వారిని తీవ్రంగా శిక్షించాలి. ఫిర్యాదీదారులకు బెదిరింపులు ఎదురవుతున్నందున వారికి ప్రభుత్వమే రక్షణ కల్పించాలి. ఇలాంటి నేరాలను విచారించే సమయంలో వీటిల్లో అంతర్గతంగా కనిపించే లింగ వివక్షతలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సాధారణంగా ఈ గౌరవ హత్యలకు స్త్రీవైపు కుటుంబీకులే బాధ్యులుగా ఉంటున్నారు. ఇటీవల ఢిల్లీ, హర్యానా ఇతర ప్రాంతాలలో చోటుచేసుకున్న ఘటనలను చూస్తే ఈ విషయం మనకు అర్థమౌతుంది. గౌరవ హత్యలకు సంబంధించిన ఎన్నో కేసులు న్యాయస్థానం ఆవరణలోకే రావడం లేదు. పరాయి కులానికి లేదా సామాజిక బృందానికి చెందిన యువకుడిపట్ల ఆకర్షితురాలైన యువతిని ఆమె కుటుంబీకులే హతమారుస్తున్నారు. ఇటువంటివన్నీ సహజ మరణాలుగా నమోదవుతున్నాయి. ఇటువంటి నేరాలను నిరోధించాలంటే, ఆకస్మిక మరణాలనూ ప్రత్యేకించి యువతుల హఠాన్మరణాలనూ విచారించే యంత్రాంగం ఉండాలి. జీవిత భాగస్వామిని స్వయంగా నిర్ణయించుకోవటానికీ, ప్రేమ వివాహాలకూ అవకాశం ఉండేలా చట్టంలో తగిన మార్పులు చేయాలి. బహిరంగంగా అవమానించటాన్ని,



లైంగిక వేధింపులనూ, చిత్రహింసలను, బలవంతపు వివాహాలను నిరోధించే చర్యలను చేపట్టాలి.

రాజకీయ చిత్తశుద్ధి ఏదీ?

గౌరవ హత్యల ఉదంతాలలో ఒక విషయం భయపెడుతుంటుంది. గౌరవ హత్యల వెనుక వున్న కుటుంబ సభ్యులు, పంచాయతీ సభ్యులకు శిక్షలు పడిన దాఖలాలు అతి స్వల్పం. పైగా వీరు చేసిన హత్యలకు కీర్తికిరీటాలు తగిలిస్తున్నారు. ఇటువంటి నేరాల విషయంలో ప్రభుత్వం చూచీ చూడనట్లు పోతుండడం వారి మొండి ధైర్యానికి కారణం. పోలీసులు, కోర్టులు, నాయకులు...ఎవ్వరూ వీరిని కాదని ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి అక్కడ వుంది. హర్యానా ముఖ్యమంత్రితో భూపేందర్‌సింగ్, కాంగ్రెస్ యువనేతలు సచిన్ పైలట్, నవీన్ జిందాల్, వంటి వారు ఉన్నత పదవులలో ఉంటూ ఖాప్ పంచాయతీలను సమర్థించారు. బహిరంగంగానే ఖాప్ పంచాయతీలకు మద్దతు పలికారు. పంచాయతీల మద్దతు లేకుండా ఎన్నికలలో ఓట్లు దండుకోవడం కల్ల. అందుకే రాజకీయ నాయకులకు కూడా ఖాప్ పెద్దల మాట వేదవాక్కు. వారినే బలపరుస్తుంటారు. దీనివల్ల నేరస్తులకు చక్కటి అవకాశం దొరికినట్లయింది. ఆ అండతో వారు మరింత పేట్రేగి పోతున్నారు. ఒకవైపున గౌరవ హత్యలపట్ల మొసలి కన్నీరు కారుస్తూ మరోవైపున ఈ దుర్మార్గాలకు కారణమైన పంచాయతీలను సమర్థిస్తున్నారు. దీంతో సమస్య జఠిలమౌతోంది. ఇలా చేయటం పోలీసుల పచ్చి అవకాశవాదం మినహా మరేమీ కాదు.

భారత రాజ్యాంగంలోని సూత్రాల ప్రకారం మన పార్లమెంటరీ వ్యవస్థ నడుస్తున్నది. కనుక ఈ సూత్రాలను కాలదన్నే రాజకీయ సమీకరణలపట్ల ప్రభుత్వం గట్టిగా వ్యవహరించాలి. కాని ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ దిశలో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. వివాహ విషయంలో మన దేశంలోని యువజనులు అంతకంతకూ స్వతంత్రత తీసుకుంటున్నారన్నది వాస్తవం. సంప్రదాయం లేదా గౌరవం పేరుతో ఈ ప్రాథమిక ప్రజాతంత్ర హక్కును అణచివేయటాన్ని అంగీకరించకూడదు. కుటుంబ సభ్యులు, బంధువులు, రాజ్యాంగేతర సంస్థలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నాయి. దీనినెంత మాత్రం అనుమతించకూడదు. ఇలాంటి వ్యవహారాలలో ప్రభుత్వం దృఢంగా నిలబడాలి. ఆధునికత్వాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ, పురోగతినీ నిలబెడుతూనే నేరస్థ చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయి చర్యలను చేపట్టాలి. గౌరవం పేరుతో సాగుతున్న కిరాతక హత్యలను ఏమాత్రం జాప్యం లేకుండా అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. ★

కథ

హర్షిత

- శాంతిశ్రీ

గులాబీ రంగు చీరలో ముగ్ధమనోహరంగా ఆ గులాబీ పువ్వే నడిచొస్తుందా అన్నట్లు బస్సు దిగి వస్తోంది హర్షిత. రావడం రావడమే రోజూలాగానే పూలమ్మే సుగుణమ్మ దగ్గరకు వచ్చి ఆగింది. ఆమె కోసం ఎదురుచూస్తున్న సుగుణమ్మ 'వచ్చావమ్మా..! ఏంటీ.. ఈరోజు ఆలస్యమైందేంటి? బస్సు అందలేదా? లేటుగా బయల్దేరారా?' అని ప్రశ్నల వర్షం కురిపిస్తూనే ఆమె కోసం ఉంచిన గులాబీ తీసి హర్షితకు అందించింది.

హర్షిత దాన్ని అందుకుంటూ.. వాసన చూస్తూ.. 'ఈ గులాబీ భలే మంచి వాసన వస్తుంది కదా..?' అడిగింది హర్షిత. 'అవునమ్మా. నీకెప్పుడూ నేను మంచి పూలే ఇస్తానమ్మా...ఈ పువ్వు నీ చీరకు చక్కగా నప్పిందమ్మా' అంది సుగుణమ్మ. 'రంగులు నాకు కనిపించవుగా.. అందుకే మంచివాసన వచ్చే పూలంటే నాకు మరీ మరీ ఇష్టం.. అందులో మల్లెలు, గులాబీ పూలంటే నాకు మరీ మరీ ఇష్టం.. చాలా థ్యాంక్సు సుగుణమ్మ' అంటూ యూనివర్శిటీలోకి దారితీసింది హర్షిత. 'అయ్యో హర్షితమ్మకు కళ్లు కనపడవన్న విషయం తెలిసినా? ఇలా అనేశానే.. అయ్యో బిడ్డ ఎంత బాధపడిందో ఏమో..నాకస్సలు బుద్ధిలేదు' అంటూ తనను తాను తిట్టుకుంటూ.. హర్షిత వెళ్లేవైపే చూస్తుండిపోయింది సుగుణమ్మ.

హర్షిత యూనివర్శిటీలో ప్రొఫెసర్. హర్షిత క్లాసంటే విద్యార్థులు ఫుల్ హాజరు. అస్సలు డుమ్మా కొట్టరు. ఆమె పాఠం చెప్పే తీరు అలా ఉంటుంది మరి. హర్షిత ఆ విధంగా పాఠం చెప్పడం తోటి ప్రొఫెసర్లకు కూడా ఆశ్చర్యం కలిగించిన సందర్భాలు ఎన్నో. హర్షిత మాట్లాడుతుంటే అందరూ కళ్లప్పగించి వినాల్సిందే. హర్షిత మాట అంత మధురంగా, సరళంగా ఉంటుంది. అంతేకాదు. సబ్జెక్టుపై ప్రిపరేషన్ కూడా అలా ఉంటుంది మరి. ఆమె చెప్పిన పాఠం ఏదైనా మర్చిపోలేమంటారు అనేకమంది విద్యార్థులు. అలా అభిప్రాయపడుతున్నారంటే అది హర్షిత గొప్పతనమే కదా!

కాలేజీ ముగించుకుని ఇంటికి చేరింది హర్షిత.

ఇంట్లోకి అడుగుపెట్టగానే చేతిలో బ్యాగ్‌ను గోడకు తగిలించి, వాష్ బేసిన్ దగ్గరకు వచ్చి చల్లని నీటితో ముఖం కడుక్కుంది. సోఫాలో కూర్చొని సిడి ప్లేయర్ ఆన్ చేసి, సంగీతం వింటూ కాసేపు రిలాక్స్ అయ్యింది. అలా పాటలు విని కాసేపు సేదతీరాక కొద్దిగా సౌండ్ పెంచి స్నానానికి వెళ్లింది. స్నానం చేసి వచ్చాక పాటలు ఆపేసి తాను పాడటం మొదలుపెట్టింది. ఆ మధురగాత్రం వింటూ వాళ్లమ్మ మైమరచిపోయింది. కాసేపు అలా సాధన చేశాకగానీ వాళ్లమ్మ వచ్చిన విషయాన్ని గ్రహించలేదు.

'ఏమ్మా ఏంటి సంగతులు?' హర్షితను అడిగింది తల్లి సౌదామిని. 'ఏం లేదమ్మా... ఈరోజు సుగుణమ్మ నాకు మంచి సువాసన వస్తున్న గులాబీ ఇచ్చింది. అది ఈరోజు నేను కట్టుకున్న చీరకు మ్యాచింగ్ అని తనే చెప్పింది. అబ్బ... ఎంత మంచివాసన వస్తుందనీ...' ఆనందంగా చెప్పింది హర్షిత.

'కళ్లుంటే ఇంకెంత ఆనందపడేదానివో కదా!' అనుకుంటూ చీరకొంగుతో కళ్లద్దుకుంది సౌదామిని. తల్లి మౌనంగా ఉండిపోయిందంటే ఏడుస్తుందనే అర్థం. అది గ్రహించిన హర్షిత. 'అలా ఏడవొద్దని నీకెన్నిసార్లు చెప్పానమ్మా! నాకు కళ్లు లేవన్న విషయాన్ని పదే పదే గుర్తుచేసి నన్ను మరింత బాధపెట్టినట్లేగానీ, నువ్వలా ఏడ్వటం నాకేమీ ఓదార్పు కాదు. నేను చాలా ఆనందంగా ఉన్నా.. ప్లీజ్ అమ్మా..! ఇంకెప్పుడూ అలా ఏడవొద్దు... నా చేతిలో చెయ్యి వేయి...' అంటూ చేయి ముందుకు చాపింది హర్షిత. ఆమె చేతిలో చేయివేస్తూ 'భోజనానికి రామ్మా...' అంటూ పట్టుకుని లేవదీసింది సౌదామిని. 'నాన్న వచ్చాక భోంచేద్దామమ్మా!' అంది హర్షిత. 'సరేలే అప్పటివరకూ వార్తలు విందాం పదా!' అంటూ హాల్లోకి దారితీసింది సౌదామిని. వాళ్లు వార్తలు వింటుండగానే 'ఏంటమ్మా ఈ రోజు వార్తలు?' అంటూ రాఘవరావు లోపలికి అడుగుపెట్టారు. 'పెద్ద విశేషాలు ఏమీ లేవు నాన్నా! ఏంటి ఈ రోజు ఇంత లేటు?' గారంగా అడిగింది హర్షిత. 'ఏం లేదురా! ఈ రోజు ఆఫీసులో ఇంటర్వ్యూలు ఉన్నాయి. పెద్దతలకాయగా నన్ను కూడా ఉండమన్నారు. అంతే.. స్నానం చేసి వస్తా మీరు భోజనాలకు లేవండి...' అంటూ వెళ్లారు రాఘవరావు. ముగ్గురూ భోజనాలకు కూర్చున్నారు. భోజనాల దగ్గర కూతురు యూనివర్శిటీలో ఆరోజు జరిగిన విషయాలు చెపుతుంటే.. ఆరోజు ఇంటర్వ్యూలో జరిగిన తమాషాలు చెప్పారు రాఘవరావుగారు. 'కబుర్లేనా తినేదేమన్నా ఉందా?' అన్న సౌదామిని చేసిన రెండు, మూడు హెచ్చరికలతో భోజనాలు ముగించారు. అందరూ మళ్లీ హాల్లోకి వచ్చి కొద్దిసేపు మాట్లాడుకుని ఎవరి బెడ్‌రూముల్లోకి వాళ్లు వెళ్లి పడుకున్నారు.

***

భరత్ పేరుకు తగ్గట్టు దేశాన్ని ఉద్ధరించడానికే పుట్టాడా అన్నట్లు ఉంటాడు. అతను చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగం. అతను చేసే సామాజిక సేవా కార్యక్రమాలు కూడా అంతే సాఫ్ట్‌గా ఉంటాయి. వికలాంగులన్నా, మానసిక వికలాంగులన్నా అతని హృదయం ద్రవించిపోతుంది. వారికోసమే తానున్నట్లు వాళ్లతో వ్యవహరిస్తాడు. ఆరడుగుల ఆజానుబాహుడు. కన్నూముక్కూ తీర్చిదిద్దినట్లు ఉంటాయి. పసిమిఛాయ.. కొద్దిగా వంకీ తిరిగిన నల్లని జుట్టు చూపరులను ఇట్టే ఆకర్షించే విగ్రహం అతనిది. అతను మాట్లాడుతుంటే ఎంతటివారైనా మౌనంగా ఆలకిస్తూ ఉంటారు. మనస్సు కూడా ద్రవించేలా మాట్లాడతాడు. వికలాంగుల గురించి అతను మాట్లాడుతుంటే అన్నీ ఉండి ఏమీ చేయలేకపోతున్నామనే అవమానం ఒకవైపు వేధిస్తుంటే, మరోవైపు కర్తవ్యం బోధపడినట్లు ఉంటుంది ఎవరికైనా. వారాంతపు సెలవులు రెండురోజులూ సేవా కార్యక్రమాల్లోనే మునిగి తేలతాడు భరత్. ఈ పనులను భరత్ ఇంత ఇష్టంగా చేస్తున్నాడంటే ఆ గొప్పతనమంతా వాళ్ల అమ్మ శారదమ్మకే దక్కుతుంది. తండ్రి సుబ్బారావు మాత్రం పైసా పైసా లెక్కలేసుకునే టైపు. శారదమ్మ చిన్నప్పటి నుంచి భరత్‌కు సమాజం పట్ల జాలిని, ప్రేమను రంగరించి పోసింది. శారదమ్మ ప్రతి శనివారం వృద్ధాశ్రమానికి వెళ్లి ఆరోజంతా అక్కడ వృద్ధులకు సేవ చేసి, సాయంత్రం ఆరుగంటలకు ఇంటిముఖం పడుతుంది. ఇలా తల్లీకొడుకూ సమాజసేవలో తన్మయత్వం చెందుతుంటారు. ఖర్చు పెట్టకుండా కాళ్లూచేతులు, నోరు నొప్పి పుట్టేలా ఎంత కష్టపడినా ఇబ్బందిలేదంటాడు సుబ్బారావు. ఇది భరత్ ఇంట్లోని విచిత్ర పరిస్థితి.

***

ఒకరోజు అంధులకు సంబంధించిన కార్యక్రమం ఆడిటోరియంలో జరుగుతోంది. దానికి భరత్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. వికలాంగుల గురించి ఎంతో ఆర్ద్రతతో ఉపన్యాసం చేస్తున్నాడు భరత్. అందరూ నిశ్శబ్దంగా వింటున్నారు. కొద్దిసేపటికి హర్షిత లేచి 'ఉపన్యాసాలు చాలా మంది చేస్తారు. పండ్లు, ఫలహారాలు చాలా మంది పంచుతారు. ఏదో ఒక అవయవం లేనివారమని మమ్మల్ని ప్రత్యేకంగా (దూరంగా) ఉంచుతారు. అయ్యో పాపం! అంటారు. ఇలా మామీద ఎవరూ జాలి, దయా చూపొద్దు. మీలో ఒక్కరిగా మమ్మల్ని చూడండి. మీకు అలాంటి అభిప్రాయం లేకుంటే.. మాపట్ల నిజంగా ప్రేమ ఉంటే.. మీలో ఒకరిగా మమ్మల్ని స్వీకరిస్తుంటే.. ఒక

అంధురాల్ని పెళ్లి చేసుకోండి చూద్దాం...!' అంటూ సవాలు విసిరింది. అందుకు ఏమాత్రం ఆలస్యం చేయకుండా 'మీకు వివాహం అయ్యిందా?' అన్నాడు భరత్. 'లేదు' అంది హర్షిత. 'అయితే నన్ను చేసుకుంటానికి మీకేమీ అభ్యంతరం లేదుగా?' అన్నాడు భరత్. 'నాకేమీ అభ్యంతరం లేదు' బదులిచ్చింది హర్షిత. 'ఈ కార్యక్రమం అవగానే మీ ఇంటికి వస్తాను మీ పెద్దవాళ్ళతో మాట్లాడతాను' అన్నాడు భరత్. కార్యక్రమంలో పాల్గొన్న వారంతా హర్షాతిరేకాలు చేశారు. కొద్దిసేపటికి కార్యక్రమం ముగిసింది.

హర్షితను తన కారులోనే ఎక్కించుకొని ఆమె చెప్పిన అడ్రస్ ప్రకారం వాళ్లింటికి తీసికెళ్లాడు భరత్. దారిలోనే ఆమె యూనివర్శిటీలో ప్రొఫెసర్ అని తెలుసుకున్నాడు. పుట్టుకతోనే అంధత్వం ఉందనీ, ఆమె తల్లిదండ్రులు ఆమెనెంతో స్థయిర్యంతో పెంచారని మాటల్లో తెలుసుకున్నాడు భరత్. భరత్ కూడా తన తల్లిదండ్రుల గురించి చెప్పాడు. ఈలోగా హర్షిత ఇల్లు వచ్చేసింది. కారాపాడు భరత్.

ఆమె ఇంట్లోకి దారితీస్తుంటే ఆమె వెనకే వస్తున్న భరత్‌కి.. అడుగుపెట్టగానే సువాసనలు వెదజల్లుతున్న పూలు స్వాగతం చెప్పాయి. తలుపు పట్టుకోగానే సంగీతం వినిపించింది. కర్టెన్ పక్కకు జరపగానే మరో వినసొంపైన ధ్వని వినపడింది. ఇవన్నీ హర్షిత కోసం ఆమె తల్లిదండ్రులు చేసిన ఏర్పాట్లని భరత్ గ్రహించాడు. చాలా ఆశ్చర్యపోయాడు కూడా. అంత మనోధైర్యంగా మాట్లాడిందంటేనే హర్షిత చాలా విషయ పరిజ్ఞానంతో పాటు మనోస్థయిర్యం కలిగిన వ్యక్తని అర్థమైంది. హాల్లోకి వచ్చేలోపు అనేకరకాల ధ్వనులు అతని ఎదను మీటాయి. సోఫాలో కూర్చోమంది హర్షిత. కూర్చున్నాడు భరత్. ఈలోపు సౌదామిని చీర కొంగు కప్పుకుని వచ్చింది. ఆమెను చూడగానే లేచి నమస్కరించాడు భరత్. 'కూర్చో బాబూ! హర్షిత ఇప్పుడే చెపుతుంది మీ గురించి. వాళ్ల నాన్నగారికి ఫోను చేసింది హర్షిత. ఆయన రావడానికి కొద్దిగా టైము పడుతుందన్నారు. 'ఆయన వచ్చేవరకూ కాసేపు అలా కూర్చుందాం రండి' అంటూ డైనింగ్ టేబుల్‌వైపు దారితీసింది సౌదామిని. అక్కడే వాష్‌బేసిన్‌లో చేతులు కడుక్కొన్నారు ఇద్దరూ. ముగ్గురూ కూర్చొని వెజిటబుల్ సలాడ్ తింటూ భరత్ వాళ్ల కుటుంబం గురించిన విశేషాలు చెపుతుంటుంటే వింటున్నారు. 'ఎంత మంచి అబ్బాయి' మనస్సులోనే అభినందించకుండా ఉండలేకపోయింది సౌదామిని. ఈలోగా రాఘవరావు జాయినయ్యారు వాళ్లతో. ఒకరి విషయాలు ఒకరు తెలుసుకున్నారు.

'ఈ రోజు శుక్రవారం కదా భరత్!' అడిగాడు రాఘవరావు. 'అవునంకుల్' అంటూ ఏంటి చెప్పండి అన్నట్లు ప్రశ్నార్థకంగా మొహంపెట్టాడు భరత్. 'ఆదివారం హర్షితను తీసుకొని మీ ఇంటికి వస్తాము' అన్నారు రాఘవరావు. 'అలాగే' అంటూ వారి వద్ద సెలవు తీసుకుంటూ సంతోషంగా బయటకొచ్చాడు భరత్. ఆ ఇంటి వాతావరణం బాగా నచ్చింది భరత్‌కు. ఇంటికి వెళ్లేలోపు పదిసార్లుకన్నా ఎక్కువే అనుకుని ఉంటాడు ఆ మాట. ఇంటికెళ్లగానే వాళ్లమ్మ చుట్టూ చేతులు వేసి కొద్దిగా పైకి లేపి చుట్టూతా తిప్పేశాడు భరత్. 'కళ్లు తిరుగుతున్నాయిరా! ఆపరా! ఏమిటీ ఈ రోజు ఇంత ఆనందం' అంటూ ఇబ్బంది పడిపోయింది శారదమ్మ.

కంగారుపడిపోయి ఆపేసి వాళ్లమ్మ భుజం చుట్టూ చేతులు వేసి సోఫాలో కూర్చొబెడుతూ 'ఏంటమ్మా! ఏమన్నా ఇబ్బందిగా ఉందా?' అంటూ నుదిటిపై చేయిపెట్టాడు. చిరుచెమటలు పట్టాయి. 'సారీ అమ్మా' అని గబగబా లోపలికి వెళ్లి మంచినీళ్లు తెచ్చి ఇచ్చాడు. 'మరేం ఫర్వాలేదులే! ఏమిటీ ఇంతకీ ఈ పట్టలేని ఆనందానికి కారణం?' మళ్లీ అడిగింది శారదమ్మ. హర్షిత గురించిన విషయం చెప్పాడు భరత్. 'చాలా మంచి పని చేశావు నాన్నా!' వెంటనే భరత్ తలను రెండుచేతులతో దగ్గరకు తీసుకొని నుదుటిపై ముద్దు పెట్టింది శారదమ్మ. అమ్మ వెంటనే ఒప్పేసుకుంటుందని భరత్‌కు ముందే తెలుసు. తండ్రి గురించే పితలాటకం. అయినా ఆయన్ని ఇద్దరూ కలిసి ఎలాగైనా మేనేజ్ చేస్తారు. ఆ ధైర్యం ఇద్దరికీ ఉంది. 'అమ్మా! వాళ్లు ఆదివారం వస్తానన్నారు. నాన్నని వేరే పనులేవీ పెట్టుకోకుండా ఇంట్లో ఉంచే బాధ్యత నీదే' అన్నాడు భరత్.

'ఓకే నాన్నా! అవన్నీ నాకు వదిలిపెట్టేయ్..' కొడుకు వీపు తడుతూ అంది శారదమ్మ.

కొడుకు సాయంతో శారదమ్మ హర్షితకు అనువుగా ఇంట్లో దేన్ని తాకినా సుమధుర సంగీతం వినిపించేలా ఏర్పాట్లు చేసేసింది.

ఆదివారం వచ్చేసింది.

హర్షితను తీసుకొని వాళ్ల అమ్మానాన్నా ఇంట్లోకి అడుగుపెట్టారు. అక్కడి వాతావరణం చూశాక వాళ్లు ముగ్ధులైపోయారు. రెండురోజుల్లోనే హర్షిత రావడానికి ఇబ్బంది లేకుండా ఇంట్లో చేసిన ఏర్పాట్లకు రాఘవరావు హృదయం ద్రవించిపోయింది. ఎదురుగా వచ్చిన భరత్‌ను హృదయానికి హత్తుకున్నారు. ఆయన స్పర్శలోని భావాన్ని భరత్ గ్రహించాడు. పరిచయ కార్యక్రమాలు అయిపోయాయి. హర్షితను తీసుకొని శారదమ్మ, సౌదామిని లోపలికి వెళ్లిపోయారు.

ఇంట్లో ఎన్ని గదులో, ఎటువైపు తలుపులూ కిటికీలూ అలమరాలూ ఉన్నాయో.. అన్ని వివరంగా హర్షితకు అర్థమయ్యేలా శారదమ్మ చెపుతుంటే సౌదామినికి సంతోషంతో గుండె ద్రవించిపోయింది. 'చాలా సంతోషం వదినగారూ! మీలాంటి మంచి సంబంధం మాకు దొరకడం. అందాలరాశి, గుణవతి అయిన కోడల్ని మాకిస్తున్నందుకు' అంటూ సౌదామిని చేతిని ఆప్యాయంగా చేతిలోకి తీసుకొని నిమిరింది శారదమ్మ. వారి ఆప్యాయతానురాగాలకు హర్షిత కుటుంబం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యింది. రాఘవరావుకు హర్షిత ఒక్కతే కూతురు, కళ్లు లేకపోతే ఏంటి? ఆస్తంతా తమదేనన్న భరోసాతో నిబ్బరంగా ఉన్నాడు సుబ్బారావు. అందరూ సంబంధం ఓకే అనుకున్నారు. పురోహితుడిని సంప్రదించారు. రెండువారాల్లో దివ్యమైన ముహూర్తం ఉందన్నాడు పురోహితుడు. ఆ ముహూర్తానికే పెళ్లిచేయాలని పెద్దలంతా నిశ్చయించుకున్నారు. పెళ్లిని చాలా నిరాడంబరంగా జరుపుకోవాలని షరతు పెట్టింది హర్షిత. భరత్ కుటుంబం అందుకు సమ్మతించింది.

***

భరత్-హర్షితల పెళ్లి రిజిస్ట్రర్ ఆఫీసులో సింపుల్‌గా అయిపోయింది. అదేరోజు రాత్రి వారికి ఇంటికి పైన ఉన్న బెడ్‌రూమ్‌లో ఏర్పాట్లు చేసింది శారదమ్మ. భోజనాలు అయ్యాక కింద ఉన్న బెడ్‌రూముల్లో పెద్దవాళ్లు ఉండిపోయారు. హర్షితను తీసుకొని భరత్ పైకి వెళ్లాడు. అక్కడ గదిలోకి అడుగుపెట్టగానే హర్షిత మనస్సుకు చాలా ఆహ్లాదంగా అనిపించింది. సువాసన భరితమైన మల్లెల పరిమళాలు, సంపెంగల సౌరభాలు, చల్లటి పిల్లగాలి, మధురమైన సంగీతం... వాటన్నింటినీ ఆస్వాదిస్తూ మైమరిచిపోయింది హర్షిత. ఆమె పరవశాన్ని తదేకంగా చూస్తూ ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని ఆప్యాయంగా నొక్కాడు భరత్. మరింత మధురంగా అనిపించింది హర్షితకు. వెంటనే ఆమె మోమును తన చేతుల్లోకి తీసుకొని నుదుటిపై ముద్దు పెట్టాడు భరత్. హర్షిత శరీరమంతా ఒక్కసారిగా పులకించిపోయింది. ఆమె పులకరింతకు భరత్ చెవిలో చెప్పిన పలకరింతలతో సిగ్గుల మొగ్గయ్యింది హర్షిత.

'హర్షితా! గోముగా పిలిచాడు భరత్! కళ్లు మూసుకునే 'ఊ' అంది హర్షిత. 'నీకింకో గమ్మత్తు తెలియజేయనా?' అంటూనే ఆమె కనురెప్పలపై ముద్దాడాడు భరత్. మొట్టమొదటిసారిగా ఆమె తన కన్నులతో పొందిన అనుభూతి అది. ఆమె ఇన్నాళ్లూ తన కన్నులు తనకేమీ ఉపయోగపడలేదని బాధపడింది. అందుకే అది ఆమెకు మధురానిభూతిగా అనిపించింది. వెంటనే 'భరత్ నీ పెదాలతో స్పృశించి.. నా కన్నులు వల్ల నా మనస్సును స్పందించేలా చేశావు. 'థ్యాంక్యూ భరత్...! ఐ లవ్ యూ...' అంటూ భరత్‌ను అల్లుకుపోయింది హర్షిత.

***

హర్షితను యూనివర్శిటీ వద్ద దింపేసి తన కంపెనీకి వెళ్లడం భరత్ దినచర్యలో ఒక భాగమైంది. అలాగే వారాంతాల్లో ఇద్దరూ వికలాంగులను కలవడం కూడా మానుకోలేదు. శారదమ్మ శనివారాలు వృద్ధాశ్రమానికి వెళ్లడమూ ఆపలేదు. అలా వారి సంసారం మూడు ఆశయాలు.. ఆరు సంతోషాలుగా సాగిపోయింది. ఇప్పుడు భరత్‌కు హర్షిత చేసే గైడెన్సుకు ఆశ్చర్యపోవాల్సిందే అంటే అతిశయోక్తికాదు. ఇప్పుడు వారిద్దరూ కొత్తవరవడితో సామాజికసేవ చేస్తూ అందరి మన్ననలూ పొందుతున్నారు. హర్షితకు కళ్లు లేవన్న విషయాన్ని ఆ ఇంట్లో అందరూ మర్చిపోయారు. ఇప్పుడు అందరికీ హర్షితే కళ్లు.. అందరూ హర్షితకు కళ్లు..

★



కరెంటు కారు

ఈ బొమ్మలో కనిపిస్తున్న కారు చూడండి. బుజ్జిది ఎంత ముద్దొస్తోందో! ఇలా చూడగానే అలా ఒకసారి ట్రయల్ ట్రిప్ వేసేయాలనిపిస్తుంది. అవునా! మీరు చూసిన ఎన్నో రకాల కార్లు ఒక ఎత్తు. ఇది ఒకటి ఒక ఎత్తు. ఇది వాటన్నిట్లోకి భిన్నమైనది. అసలు దీని స్టైలే వేరు. ఇంత బూస్ట్ ఇస్తున్నారు. దీని ప్రత్యేకత ఏంటబ్బా...అనుకుంటున్నారా! ఇంత సొద దాని కోసమే కదా. ఈ కార్ మామూలు కారు కాదు. కరెంటు కారు. ఒక్కటంటే ఒక్క బ్యాటరీ సాయంతో గంటకు 30 కిలోమీటర్ల వేగంతో రయ్యిమని నడుస్తుంది. దీన్ని చూడ్డానికి చైనాలో జనం తెగ ఎగబడుతున్నారంట. దాంతో దీని సృష్టికర్త ఝూంగ్ హైటింగ్‌కు ఒక ఆలోచన వచ్చింది. దీన్ని మార్కెట్లోకి తీసుకురావాలని... రోడ్లమీద అది పరిగెడుతుంటే చూడాలని ఆశపడుతున్నాడు. ఇప్పటికే దీని ధర 5600 యువాన్లు.

పచ్చబొట్టు చెరిగిపోదులే...



ఇప్పుడంతా పచ్చబొట్టు ఫ్యాషన్ నడుస్తోంది. స్టార్లు, సామాన్యులు అన్న బేధం లేకుండా వేయించుకుంటున్నారు. తమకిష్టమైన హీరోలు, హీరోయిన్లు, కార్టూన్ బొమ్మలు, డిజైన్లను పచ్చబొట్లగా మలచుకొంటున్నారు. అయితే శరీరమంతా పచ్చబొట్టు వేయించుకొన్నవారిని మీరెప్పుడైనా చూశారా? అయితే ఇవాళ మీ ముందుకొచ్చిన మహిళను చూడండి. పేరు జూలియా. అమెరికా వాసి. తల నుంచి బొటనవేలి వరకు దాదాపు 95 శాతం శరీరాన్ని పచ్చబొట్లతో కప్పేసుకుంది. గిన్నిస్ రికార్డు సృష్టించింది. అసలు జూలియా పుర్రెకు పచ్చబొట్టు పొడిపించుకోవాలన్న బుద్ధి ఎందుకుపుట్టింది? అంటే... అదో పెద్ద కథ. ఆమెకు ఒకరకమైన చర్మ సమస్య వుంది. దాన్ని కప్పిపుచ్చడమెలాగో తెలీలా? వైద్యులను కలిసింది. అదే రంగు చర్మాన్ని అతికించొచ్చేమోనని చూశారు. కానీ కుదర్లా. దాంతో జూలియా మెదడులో పచ్చబొట్టు ఆలోచన మెరిసింది. అంతే...ఇక తనకు నచ్చిన వ్యక్తులు, కార్టూన్ పాత్రలు, బొమ్మలు...అన్నీ....వేయించేసుకుంది. గిన్నిస్ పుస్తకం ఎక్కేసింది.

తెల్సా!

కండల రాణి



మామూలుగా మనకు కండల ప్రదర్శన అనగానే ఎవరు గుర్తొస్తారు? రకరకాల ఫోజులు పెట్టిన మగవాళ్లు మదిలో మెదులుతారు. కానీ... ఇందులో మేమేం తక్కువ కాదని మహిళలూ రంగంలోకి దిగారు. 1970ల నుంచి ఇది మొదలైంది. ఇదిగో ఈ ఫొటోలో కండల ప్రదర్శన చేస్తున్న శక్తిస్వరూపిణి ఎవరనుకుంటున్నారు? పేరు ఐరెన్. పుట్టింది డెన్మార్క్‌లో (1966). 2 సంవత్సరాల వయసులో తల్లిదండ్రులతో కలిసి స్వీడన్ చేరింది. 20 ఏళ్లు వచ్చేసరికి గూటెన్‌బర్గ్ చేరుకుంది. ఇప్పుడు మనకు కనిపిస్తున్న కండలకోసం ఆమె కొన్ని సంవత్సరాల పాటు జిమ్‌లో గడిపింది. కఠిన శ్రమ చేసింది. మీ కంటికి ఆమె అందంగా కనిపించొచ్చు. లేదా వికారంగా అనిపించొచ్చు. కానీ ఆమె మాత్రం స్వీడన్‌లోని శక్తివంతమైన మహిళగా గుర్తింపు పొందింది.

పాముల దొంగ

జంతువులను, కీటకాలను అనుమతి లేకుండా పరాయి దేశాలు తీసుకెళ్లడం నేరం. ఆ సంగతి తెల్సి కూడా కొంతమంది అందుకు పాల్పడుతుంటారు. ఎవరికీ కనబడని విధంగా వాటిని కట్టుకొని సరిహద్దులు దాటిస్తుంటారు. అక్కడ లాభసాటిగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటుంటారు.అయితే పట్టుబడితే మాత్రం శ్రీకృష్ణ జన్మస్థానమే దిక్కు. అలాంటి సంఘటన ఇటీవల ఒకటి జరిగింది. 14 పైధాన్లను (పెద్ద పాములు), 10 ఊసరవెల్లులను స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడిపోయాడో స్వీడన్ వాసి. ఎలాగనుకుంటున్నారు. పసిగుడ్లుగా వున్న ఈ పాములు, ఊసరవెల్లులను చిన్న చిన్న సంచులలో వేసి మూతులు కట్టేశాడు. తర్వాత వాటిని ఛాతీమీదా, కాళ్లకు కట్టుకుని ఉత్తర యూరప్ దేశానికి రవాణా చేయబోయాడు. విమానాశ్రమంలో అధికారులు ఊరుకుంటారా! ఇతగాడి మోసాన్ని బయటపెట్టారు. నాలుగు తన్ని బొక్కలో వేశారు.



సాహితీ మిత్రుల కవిత 2009
సంపాదకులు: డా॥ పాపినేని శివశంకర్, దర్భశయనం శ్రీనివాసాచార్య
పేజీలు : 176, వెల : 100/-
ప్రతులకు : సాహితీ మిత్రులు 28-10-26/1, మసీదు ఎదురు, అరండల్ పేట, విజయవాడ - 2.
సెల్ : 9490634849
నవోదయ బుక్‌హౌస్, నవోదయ పబ్లిషర్స్, విజయవాడ - 2

నిండైన కవిత

ఈ కవితా సంపుటిలో 2009లో వివిధ పత్రికల్లో అచ్చుయిన ప్రముఖుల కవితల్ని 83 దాకా ఎంపిక చేసుకుని ముద్రించారు. కనీసం మరో 17 మందినైనా ఔత్సాహికుల్ని పరిచయం చేస్తే బాగుండేది."శిలలు కలలు" అనే డా॥ సంజీవదేవ్ గారి కవిత (పేజీ125) ఆ పూర్ణిమనాటి శారద రాత్రి, అంతా ఆ వెండి వెన్నెలలో చెక్కుతూనే వున్నాడు శిల్పి, నిరాహారంగా, నిరంతరంగా, చంద్రుడు అస్తమించాడు? ఉదయించింది శిలాఖండం కళాఖండంగా, అనే గొప్ప భావంతో కూడిన సంజీవ్ దేవ్ కవిత స్వదస్తూరితో ముద్రణ ప్రయత్నం అభినందనీయం. ఎండ్లూరి సుధాకర్ "కూనలమ్మ పదాలు" (పు 123) ఆరు దశాబ్దాల అనుభవం, పులి మింగదని గ్యారంటీ లేదు" (పేజీ115) అనే సిహెచ్. మధు కవిత.. 'రాజ్యం కపటత్వాన్ని తెలుపుతుంది. నా మీద అతను సముద్రమై ప్రవహించినా, అతనిమీద నేను వెన్నెలై కురిసినా బాధ్యతంతా ESTROZEN ది' అంటూ మహెజబీన్ కవిత (పేజీ104) పురుషాధిక్యతపై సంధించినట్లుగా అనిపిస్తుంది. ఈదారి ఎక్కడికెళుతుందో నాకు తెలియదు, నడక వరకే నా పని. ప్రతిష్టకో అప్రతిష్టకో అంటూ రెక్కల యాత్రను (పేజీ76) ఎం.కె సుగమ్‌బాబు రచన నవ్యత్వంగా వుంది. జాతి నింగిపై ఎగిరే పతాకం. నింగికి చేతులు చాచి, నిప్పులాంటి కొత్త రక్తాన్ని కోరుతుంది. కొత్త తరాన్ని ఆహ్వానిస్తుంది. (పేజీ 71) అందో పాంచభౌతికం అనే కవితను (నాగభైరవ కోటేశ్వరరావు రచన) ప్రచురించడం చాలా బాగుంది. నీలో నువ్వు కొట్టుకుపోతున్న నిన్ను ఆమె రక్షించగలదు. ఆమె కలదు. నువ్వు లేవు అంటూ కె.శివారెడ్డి గారి కవిత స్త్రీ ఔన్నత్యాన్ని ప్రశంసించిన రీతిలో అద్భుతంగా వుంది. 'ప్రభాతం చావదు' అంటూ వరవరరావు గారు రాసిన కవితలో శ్రీలంకలోని తమిళుల పోరాటం రాసినట్లుంది. "ఈలం ఏర్పడటానికి జాతి బతికుంటే చాలు, జాఫ్నా బతికుంటే చాలు (పేజీ80) ఇంకా కవితా సంపుటిలో చాలా కవితలు ... ప్రగతిశీల అభ్యుదయంగా వున్నాయి. డా॥ అద్దేపల్లి, నిఖిలేశ్వర్, స్కైబాబు, సిద్దారెడ్డి, ఛాయారాజ్, జూపాక సుభద్ర, అరుణ్ సాగర్, జూలూరి గౌరీ శంకర్, యాకూబ్, అసరవిల్లి కృష్ణ, విమల, డా॥ సి. నారాయణరెడ్డి, రివేరా..., "మో", శ్రీనివాస్ రెంచనాల, శిఖామణి, అమ్మంగి వేణుగోపాల్, డా॥గోపి వంటి ప్రముఖ కవుల కవితలతో ఈ కవిత 2009 ఎంతో నిండుతనం సంతరించుకుంది.

- తంగిరాల చక్రవర్తి

సాహిత్యాభిమానులకు కరదీపిక

ఆత్మ నుంచి అక్షరానికి
(వ్యాస సంపుటి)
రచయిత : డా॥దేవరాజు మహారాజు
పేజీలు : 108, వెల : 60/-
ప్రతులకు : ఎ.వి.కె ఫౌండేషన్, నవోదయ బుక్‌హౌస్, ప్రజాశక్తి, విశాలాంధ్ర బుక్‌హౌస్.

సాహితీవేత్తలకు సమాజమే ఒక ప్రయోగశాల! అని నమ్మే డా॥దేవరాజు మహారాజు 1974 నుండి సాహితీ రంగంలో తనదైన ప్రత్యేక కృషి కొనసాగిస్తున్నారు. అనేక కవితా సంపుటులు ప్రచురించిన దేవరాజు గారు కథలు, బాలసాహిత్య రచనలు, ఎన్నో అనువాదాలు చేసిన నిత్య సాహితీ రుషి. ఈవ్యాస సంకలనంలో 21 వ్యాసాలున్నాయి. సాహిత్యం, కళలు, బాలల రంగస్థలం, గ్రంథాలయాలు, రచన – ఒక మహా రసాయనిక చర్య, కథ, ప్రయోగాత్మకత అనువాద ప్రపంచంలో కవితానువాదం, విధానకర్తల భాషాపటిమ, భాషే మన ఐడి కార్డు, ప్రాంతీయతలోనే సాహిత్యం ఆత్మ... మొదలైన అంశాలపై వారి అనుభవసారాన్ని అక్షరీకరించారు. 'ఆంధ్రజనసంఘం' పునరుద్ధరించుకుందామా? వ్యాసంలో 1921 నుండి 2003 దాకా ఎన్నో సంఘటనలు... ఆ వ్యాసంలో చర్చించారు. యునెస్కో 2000లో నిర్వహించిన సర్వేలో ఆరువేల భాషల్లో మూడువేల భాషలు అంతరించిపోయే అవకాశముంది. మన నిర్లక్ష్యం వల్ల, పాలకుల విధానాల వల్ల 2025 నాటికి తెలుగు భాష అంతరించి పోయే ప్రమాదముందని మేధావులు, భాషాభిమానులు ఆందోళన పడుతున్నారు. ప్రాంతీయ విభేదాల వల్ల, కుళ్ళు రాజకీయాలవల్ల, కుసంస్కారులవల్ల, అక్షరాస్యులయిన అవివేకుల వల్ల మనం 2025 వరకు కూడా ఎదురు చూడాల్సిన పనిలేదు అంటారు (పేజీ95). 'సమాజ పురోభివృద్ధికి గ్రంథాలయాలు' అనే వ్యాసం ఎన్నో అంశాలు మన ముందు ఉంచారు. టీవీ ఛానళ్లలో, కంప్యూటర్ సిడిల్లో, ఇంటర్‌నెట్‌లో పడి కొట్టుకుపోతున్న ఈతరం యువత, పుస్తక పఠనానికున్న ప్రాధాన్యతను ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది (పేజీ99). నేడు రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట కవితా సంపుటాలు ఆవిష్కరింపబడుతున్నాయి. ప్రతిరోజు కవిత్వ ప్రయోజనాలు, సంక్లిష్టత, కవిత్వ ప్రయోజనాన్ని దెబ్బతీస్తుంది (పేజీ79) అనే వ్యాసం యువ కవులకు స్ఫూర్తిదాయకమైనది. అలాగే 'భారతీయ సాహిత్యంలో స్త్రీ' వ్యాసం (పేజీ71) ఎంతో విలువైనది. ప్రయోజనకరమైనది. "మేనేజర్ల నుండి సాహిత్యాన్ని రక్షించండి' (పేజీ 82) అనే వ్యాసం ఈ పుస్తకానికే మణిపూస లాంటిది. విమర్శకుల్ని సమీక్షకుల్ని, ఆలోచింపచేసే చక్కటి వ్యాసంగా పేర్కొనవచ్చు. తెలుగు సాహిత్యాభిమానులకు చక్కటి కరదీపిక ఈ వ్యాస సంపుటి.

- ప్రసన్న కుమారి

స్వీకారం

Tender Rays
Varenya Reddy
With Telugu rendering
by
Dr.C.Narayana Reddy
Rs.150/-, pages.63
For Copies
Visalandhra Publishing House



అప్పూను అతికిద్దాం

చిన్నారులూ... ఇక్కడ అప్పు అనే ఏనుగు పిల్ల వుంది చూశారుగా. దానికి కూసింత స్టైయిల్ ఎక్కువ. ఆ విషయం దాని వేషం చూస్తే అర్థమౌతోందనుకుంటా. అలా ఫోజు పెట్టి పాపం అది ఒక ఫొటో దిగింది. కాకపోతే అదంటే ఇష్టం లేని కోతి ఒకటి ఆ ఫొటో లాక్కుని చించేసింది. ఇప్పుడు అప్పు దాన్ని అతికించే పనిలో పడింది. దానికి మనం కొంచెం సాయం చేస్తే బావుంటుందికదా.



ఎన్ని జంతువులున్నాయ్?

నేస్తాలూ...ఇక్కడ కొన్ని ఆంగ్ల అక్షరాలున్నాయికదా. వాటిని ఉపయోగించి మీరు ఎన్ని రకాల జంతువుల పేర్లు చెప్పగలరు? ప్రయత్నించి చూడండి. ఆఖరుకు మా సమాధానంతో పోల్చుకోండే. అయితే అన్ని జంతువుల్లోను ఆంగ్ల అక్షరం '0' కనిపించాలి. మరి మొదలెట్టండి వెతుకులాట.



జవాబు: goat, toad, dog, ox, fox

తేడాలు కనిపెట్టాలోచ్

ఫ్రెండ్స్! ఈ పెద్దమనిషి ఓసారి ఓ ఆర్టిస్టు దగ్గరకెళ్లి తన బొమ్మ వేయమన్నాడు. అతను వేశాడు. కాకపోతే రెండు వేసిచ్చాడు. అవి చూడ్డానికి ఒకేలా వున్నా 7 తేడాలున్నాయి. వాటిని మీరు ఏడు సెకన్లలో కనిపెట్టాలి. మరి రెడీనా!



నేర్చుకుందాం



వయసెంత?

హాయ్!...ఇక్కడ ఓ కుటుంబ సభ్యుల బొమ్మలున్నాయి. వాటిని చూచి వారి వయసెంతో చెప్పగలరా? చెప్పలేరా... పోనీ ఒక క్లూ ఇమ్మంటారా? బొమ్మను బాగా పరిశీలనగా చూడాలంతే. జవాబు తెల్సిపోతుంది.



జవాబు: కొడుకు-30, మనవడు-10, తాతయ్య-90, కోడలు-23, తల్లి-50, అమ్మమ్మ -80, తండ్రి-61.

సూపర్ గురి

రాబిన్‌హుడ్ గురిచూసి బాణాలు వదలడంలో దిట్ట. ఇదిగో ఓసారి నేస్తాలతో పందెం వేసి కళ్లకు గంతలు కట్టుకుని మరీ బాణం వేశాడు. సరిగ్గా లక్ష్యాన్ని ఛేదించాడు. ఇంతకీ రాబిన్ వదిలిన బాణం ఏయే మార్గాలగుండా లక్ష్యాన్ని చేరింది? అది తెల్సుకోవాల్సింది మాత్రం మీరే!. మరి మొదలెట్టండీ...

తూనీగ...తూనీగ..

చినుకులు పడుతున్నాయనగానే మనకు తూనీగలు కనిపిస్తాయి. కప్పలకు ఇవంటే ఎంత ఇష్టమో. ఇదిగో ఇక్కడ ఒక పేద్ద కప్పు బోలెడన్ని తూనీగలను రెప్పవేయకుండా చూస్తోంది. అబ్బ అన్ని తూనీగలూ నా బుజ్జి బొజ్జలోకి వెళ్లిపోతే ఎంత బావుంటుందో! అనుకుంటోంది. ఇంతకీ అక్కడ ఎన్ని తూనీగలున్నాయి?



సమాధానం: పదిహేడు తూనీగలు



పిరమిడ్ పూరిద్దాం

చిన్నారులూ...ఇవాళ మీకు లెక్కల్లో ఎంత ప్రవేశం వుందో తెల్సుకోవాలనుకుంటున్నాం. అందుకే ఈ పిరమిడ్ తీసుకొచ్చాం. మేం అడిగిన ప్రశ్నల జవాబులను వరుసగా ఈ పిరమిడ్ ఖాళీలలో నింపితే చాలు. తర్వాత మా జవాబుతో పోల్చుకోవడం మరువకండి.

1. దీనికి రోమన్ అంకె లేదు.
2. పై దానికి ఎడమవైపున 1 పెడితే సరి.
3. తొలి పది బేసి సంఖ్యల మొత్తం.
4. **143×7=**
5. **111111÷11=**

జవాబు:



మాటల కోట - 9

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1		2	3		4	■	5	6
	■	7		■	8	9		
■	10		■	■	11			■
12		■	13		■		■	14
15		16	■	17	18		■	
■	19			■	20			
21	■		■	22			■	■
23	24	■	25		■	■	26	27
28		■	29		■	30		

అడ్డం

1. ఇల్లు కట్టి చూడు... దీన్నీ చేసి చూడమన్నారు తెలుగు పెద్దలు (6)
5. రుణం (2)
7. కన్ను (2)
8. అటు నుండి పరుగులు (4)
10. వ్రాత మాట్లాడే, రాసే భాష (2)
11. తక్కువ, కురచ (3)
12. తల్లికి అటు నుండి ఇటు సంస్కృతం నేర్పండి (2)
13. చినుకులు, వర్షం (2)
15. ఏడు అడ్డమే. సర్వేంద్రియానాం ప్రధానం (3)
17. వై.ఎస్ జిల్లా పాతది. కకావికలమయింది. పాపం (3)
19. ఆసన్నమైన సమయం తారుమారైంది (3)
20. రుచికరమైన (4)
22. శివుడి వాహనం బహువచనమై ఎటెటో పరుగులెత్తాయి (3)
23. దోవ, తోవ (2)
25 కాకినాడ ప్రత్యేక వంటకం దారి మార్చింది (2)
26. వచ్చి, జతపడి (2)
28. తోట కాపలాదారు, రక్షకుడు. ఇటువాడు కాదు, అటువాడు (2)
29. ఐదు అడ్డమే (2)
30. రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంతో కొడవటిగంటి కుటుంబరావు రాసిన నవలను చదవండి (3)

నిలువు

1. దీనిమీద నుండి పొయ్యిలో పడిందని తెలుగు నానుడి (2)
2. చేతులతో నేసేది (3)
3. నిరక్షరాస్యుడి నోట చిత్రం (2)
4. నీళ్లను నిలబెట్టడం కాదు. అప్పుడప్పుడు పొలాన్ని తడపడం. తడబడింది (3)
5. గ్రామాల్లో ఇంటి ముందు వాకిలికి రెండు వైపులా ఉండేవి. ఇక్కడ ఒక్కటే (3)
6. స్వాతంత్ర్య పోరాటంలో భాగమయిన రుచి పదార్థం. కింద నుండి పైకి పోయింది (2)
9. భారతయుద్ధ కారక సోదరులు (6)
10. ఈ పుక్కిట పురాణం రామకీర్తనే (4)
12. 'నా' అని ఎవరైనా అంటే మనం ఇలా రాయాలి (2)
14. మూడు వందలు (3)
16. 'అంతులేని' గజిబిజి (3)
18. వండినది (3)
21. రాముడికి హేతుతత్వం బోధించిన రుషి (3)
22. కొట్టు (3)
24. కింద నుండి పలుకు (2)
25. పడు, పట్టు తప్పు, విడిపోవు (2)
26. చే...చే...చే... కాకర కాయ రుచి (2)
27. దీన్ని శిక్షగా వేశారంటే చంపేయమనే (2)

మాటలకోట - 8 జవాబు

1 ది	2 గు	3 బ	4 డి	■	5 గు	ర	6 జా	7 డ
8 ద్దు	హ	రి	స	■	పో	■	9 ర	వ
బా	■	■	■	10 ఆ	లు	11 మ	గ	లు
12 టు	13 బా	14 ద	త	■	■	15 ర	ణం	■
■	16 ట	జ	■	■	17 రూ	క	■	■
18 ర	సా	ను	19 భూ	20 తి	■	■	21 నం	డి
22 స	రి	■	23 రి	వా	24 జు	■	ఆ	■
జ్ఞ	■	25 ఓ	■	26 రి	లా	■	27 గ	28 వం
29 దు	బు	ద	క్క	■	30 యి	కి	లిం	పు

కళ్లజోడు

రామవరప్పాడు చాలా చిన్న గ్రామం. అక్కడ తిమ్మయ్య అనే రైతు వుండేవాడు. పొలం పని బాగా చేసేవాడు. విశ్రాంతి వేళల్లో ఇంటి బయట అరుగుమీద కూర్చునేవాడు. అలా ఓసారి అతని దృష్టి పోస్ట్‌మ్యాన్ మీద పడింది. అతను ఉత్తరాలు తీసుకొచ్చి అడ్రస్ వెతికి మరీ ఇస్తున్నాడు. చిరునామా చదివేటప్పుడు మాత్రం కళ్లజోడు పెట్టుకోవడం గమనించాడు తిమ్మయ్య. ఓహో! చదవాలంటే కళ్లజోడు వుండాలిగామోసు అనుకున్నాడు.

తర్వాత అతను అలా కళ్లజోడు పెట్టుకుని చదివే వారిని చాలా మందిని చూశాడు. స్కూలు మాస్టారు, ఊరి సర్పంచ్, కిరాణాషాపు యజమాని... వారు పుస్తకాలు, న్యూస్ పేపర్లు ఏం చదవాలన్నా... కళ్లజోడు పెట్టుకునే చదువుతున్నారు.

'నీ దుంపతెగ. ఈ కళ్లజోడు ఎంత మాయదారిది. హాయిగా చదివేసేయొచ్చు" అనుకున్నాడు. తనుకూడా ఏదైనా చదవాలంటే కళ్లజోడు అవసరమనుకున్నాడు. అంతేకాదు ... ఈసారి పట్నం పోయినప్పుడు వాటిని తప్పనిసరిగా కొనాలని కూడా నిర్ణయించుకున్నాడు.

"అప్పుడు నేను కూడా వాళ్లందరిలాగా చదివేస్తాను" అని తనకు తను చెప్పుకున్నాడు పెద్దగా.

***

కొద్దిరోజుల తర్వాత తిమ్మప్ప గొడుగు కొనడానికి పట్నం వెళ్లాడు. గొడుగుల షాపు పక్కనే కళ్లజోళ్ల షాపు ఒకటి కనిపించింది అతనికి. సంతోషంగా అక్కడికి వెళ్లాడు.

"నేను చదవడానికి ఏవైనా మంచి కళ్లజోళ్లు చూయించండి" అనడిగాడు తిమ్మప్ప.

షాపతను తిమ్మప్పకు చాలా రకాల కళ్లజోళ్లు చూయించాడు. వాటిలో ఒక్కొక్కటి పెట్టుకుని చదవాలని చూశాడు. కానీ ఒక్క పదం కూడా అతను చదవలేకపోయాడు.

"ఈ కళ్లజోళ్లన్నీ పనికిరానివి" అనరిచాడు కోపంగా తిమ్మప్ప. అంతేకాదు. తను పెట్టుకున్న ఒక కళ్లజోడును కింద విసిరి కొడుతూ

"నేను ఒక్క ముక్క కూడా చదవలేకపోతున్నాను" అన్నాడు చిరాగ్గా.

షాపు యజమాని తిమ్మప్ప చేష్టలను నిశితంగా పరిశీలించసాగాడు. తిమ్మప్ప చేతిలో పుస్తకం తిరగేసి వుంది. దాన్ని చూడగానే అతనికో విషయం అర్థమైంది. తిమ్మప్పకు చదువు రాదు. కానీ చదవాలనుకుంటున్నాడు. అదీ కళ్లజోడు పెట్టుకొని...

దాంతో వచ్చిన నవ్వు ఆపుకుంటూ..."ఒకవేళ మీకు చదువు రాదేమో" అన్నాడు.

"కాదు...అవుననుకో. అందుకేగా నేను కళ్లజోడు కావాలంటోంది. అప్పడైతే ఇతరులకు లాగా చదవగలననేగా మీ షాపుకొచ్చింది" అన్నాడు తిమ్మప్ప కాస్త చికాగ్గా.... అమాయకంగా.

షాపు యజమాని అప్పుడు కూడా నవ్వు ఆపుకుంటూ...

"కళ్లజోడు వుంటే నీకు చదువు రాదు. కళ్లజోడు వల్ల స్పష్టంగా కనపడుతుంది. అంతే. దీనికంటే ముందు నువ్వు చదవడం నేర్చుకోవాలి" అన్నాడు.

పాపం తిమ్మప్ప నీరసంగా ఇంటి దారి పట్టాడు. అయితే ముందుగా చదువు నేర్చుకోవాలని ఆ తర్వాతే కళ్లజోడు సంగతి చూడాలని నిర్ణయించుకున్నాడు.





కల'రింగ్' అదిరింది!



ఏదైనా మంచి ఇల్లు చూస్తే ఏమనిపిస్తుంది? అబ్బ ... అలాంటి ఇల్లు కట్టుకుంటే ఎంత బావుంటుంది? అని. కానీ కొందరికి కొన్ని ఊహలు, ఆశలు, కలలు వుంటాయి. తాము కోరుకున్న సౌకర్యాలతో ఇల్లు కట్టుకోవాలనుకుంటారు. కట్టించుకుంటారు కూడా. అయితే... ఫిలిప్పీ టోర్నర్ అనే ఫ్రెంచ్ నగల వ్యాపారికి ఓ ఐడియా వచ్చింది. వెంటనే స్వప్న సౌధాలను ఉంగరాలుగా తయారుచేసేశాడు. ఇందుకోసం పుత్తడి, ప్లాటినం వాడాడు. అంతేకాదండోయ్! రత్నాలను కూడా అక్కడక్కడా అద్దాడు. అయితే చిక్కంతా ఇక్కడే వుంది. మామూలు ఇల్లు కొనుక్కుంటే ఎంత ఖర్చు అవుతుందో ఈ ఉంగరం కొనుక్కోవాలన్నా అంతే అవుతుందట. కల'రింగ్' అదిరిందా!